
# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

16లో..

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం14, మార్చి, 2023
16 పేజీలు

## ఆకాశమంత ఎత్తుకు..

# మన బోస్..

### 60ఏండ్ల సినీ పరిశ్రమను వినీలాకాశానికి చేర్చిన ఆస్కార్ అవార్డు


చంద్రబోస్ స్వగ్రామంలో సంబరాలు



2 లో..

**చిట్యాల, మార్చి 13, ప్రభాతవార్త**

దర్శకుడు రాజమౌళి నేతృత్వంలో రూపొందించిన ఆర్ఆర్ఆర్ సినిమా ఆస్కార్ అవార్డుతో ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 60ఏండ్ల సినీ ప్రస్థానాన్ని నాటు నాటు పాటతో సినీ గేయ రచయిత చంద్రబోస్.. ఆస్కార్ అవార్డు అందుకొని దేశఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటాడు. లాస్ ఏంజెల్స్‌లో 95వ అకాడమి అవార్డుల ప్రధాన ఉత్సవంలో ఆర్ఆర్ఆర్ సినిమాలోని చంద్రబోస్ రచించిన నాటు నాటు పాట టాలీవుడ్‌లో ప్రభంజనం సృష్టించింది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో దేశ ప్రజలు ఆశించిన మేరకు అవార్డును కైవసం చేసుకొని చరిత్రను తిరగరాసింది.



## దేశసంపదను దోచుకున్న దొంగలు

# బిజెపి నాయకులు



2 లో..

ప్రజలు కూడబెట్టుకున్న సొమ్మును దోచుకున్న దొంగ పీఎం దోస్త్

రామచంద్ర పిళ్లైనుకొట్టి తప్పుడు వాంగ్మూలం ఇప్పించారు

బిజెపిపై నిప్పులు చెరిగిన మంత్రి సత్యవతిరాథోడ్

## మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా పెండ్యాల మమత



2 లో..

## నిముషం ఆలస్యమైనా

# నో ఎంట్రీ



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ఒత్తిడిని జయించడానికి టెలీమానస్ టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, సంబంధిత అధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.

**జిల్లా వ్యాప్తంగా ఇంటర్‌పరీక్షలకు 18కేంద్రాల ఏర్పాటు**

**మొత్తం పరీక్షరాసే విద్యార్థులు 9363**

**విద్యార్థుల సందేహాలకు టెలీ మానస్ 14416**



2 లో..

# ఆకాశమంత ఎత్తుకు.. మన బోస్..

(మొదటి పేజీ తరువాయి..)

నాటు నాటు పాటకు అస్కార్ అవార్డు రావడం పట్ల తెలంగాణతో పాటు తెలుగు రాష్ట్రాలు పులకరించిపోయాయి. డి.రామానాయుడు ఆశీస్సులతో సినీ పరిశ్రమలో ఆరంగేటం చేసిన మన చంద్రబోస్ ఆస్కార్ అవార్డు అందుకొని బాస్‌గా చరిత్ర పుటల్లోకి ఎక్కారు. 1994లో తాజ్‌మహల్ చిత్రంలో మంచుకొండల్లోని చంద్రమా అనే పాట రాసి తొలి చిత్రంలో మంచి పేరు ప్రఖ్యాతలు అందుకున్నారు. నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమోరీస్ సినిమాలో మౌనంగానే ఉండమని అనే పాటకు నంది అవార్డు అందుకున్నారు. అలాగే నేనున్నాను అనే సినిమాలో చీకటితో వెలుగే చెప్పెను నేనున్నానని అనే పాటతో రెండవసారి నంది అవార్డు అందుకొని సినిపరిశ్రమలో పేరు ప్రఖ్యాతలు ఘటించారు. ఇలా సుమారు 3000పై చిలుకు పాటలను రచించి తన బాణిని వినిపించారు. సినీ పరిశ్రమలో సీనియర్ రచయితల సరసన చేరిన చంద్రబోస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన కనుకుంట్ల మధునమ్మ-నరసయ్య దంపతులుగా చివరి సంతానంగా జన్మించారు. ప్రాథమిక విద్యను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేశారు. 1984-85సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేశారు. పాలిటెక్నిక్ ద్వారా ఎంట్రెన్స్ రాసి జెఎన్‌టియు యూనివర్సిటీలో బిటెక్ పూర్తి చేశారు. చంద్రబోస్ తండ్రి వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. చిన్నతనం నుండి చంద్రబోస్‌కు పుస్తకాలు విరివిగా చదివే అలవాటు ఉందని గ్రామస్తులు తెలిపారు. లైబ్రరీ ఇంటి పక్కనే ఉండడం వల్ల నిత్యం పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర మ్యాగజైన్లను చదివి ఆకలింపు చేసుకునేవాడని చెప్పారు. బిటెక్ చదువుకుంటూ పాటలపై మక్కువతో డి.రామానాయుడు రూపొందించిన తాజ్ మహల్ చిత్రంలో మంచుకొండల్లోన చంద్రమ అనేపాటతో ప్రారంభమైన చంద్రబోస్ జర్నీ నాటు నాటు సాంగ్‌తో ఆస్కార్ అవార్డుకు చేరుకోవడం గర్వకారణంగా ఉందని స్థానిక గ్రామస్తులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేసి నినాదాలు చేశారు. భారతదేశ కీర్తిని ఆకాశం ఎత్తుక్కు తీసుకెళ్లి చాటారని కొనియాడారు. ఆస్కార్ అవార్డుతో తమ ఖ్యాతి దేశాలకు పాకిందని ఆనందం వ్యక్తం చేశారు.





**-గ్రామంలో సేవా కార్యక్రమాలు..**

తాను విద్యను అభ్యసించిన ప్రభుత్వ పాఠశాలలో సేవా కార్యక్రమాలు చేపట్టి, పాఠశాల అభివృద్ధికి చంద్రబోస్ సహకరించినట్లు గ్రామస్తులు తెలిపారు. పాఠశాలకు ప్రధాన గేటు ఏర్పాటు చేయడం, 84-85బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఆడిటోరియం గదిని నిర్మించడం జరిగిందన్నారు. సినీ పరిశ్రమలో ఉన్నత శిఖరాలకు ఎదిగిన తన స్వగ్రామంలోని పాఠశాలను మర్చిపోలేదని గ్రామస్తులు వినిపించారు.

**-చంద్రబోస్ ఆస్కార్ అవార్డు అందుకోవడంపై గర్వపడుతున్నాం..**

**-సర్పంచ్ కర్రె మంజుల-అశోక్ రెడ్డి**

సినీ పరిశ్రమలో తన పాటల బాణితో ఉర్రూతలూగించి, ఆస్కార్ అవార్డు అందుకుని భారతదేశ ఖ్యాతిని చాటిన చంద్రబోస్‌ను చూసి గర్వపడుతున్నామని సర్పంచ్ కర్రె మంజుల-అశోక్ రెడ్డి అన్నారు. తమ గ్రామ ఖ్యాతిని చాటిన చంద్రబోస్ మరెన్నో అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

**-బాల్య స్నేహితుడిగా గర్వపడుతున్నా : దావు వీరారెడ్డి**

అస్కార్ అవార్డుతో సినీ పరిశ్రమలో ఒరవడి సృష్టించిన చంద్రబోస్ తన బాల్య స్నేహితుడు కావడం గర్వంగా ఉందని గ్రామానికి చెందిన దావు వీరారెడ్డి అన్నారు. జాతీయ స్థాయిలో దేశం గర్వపడే అవార్డుకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**-మండల ఖ్యాతి కీర్తి పతాక స్థాయికి : ఎంపిపి దావు వినోద**

చల్లగరిగ గ్రామానికి చెందిన చంద్రబోస్ వర్తమాన సినీ గేయ రచయితగా ఎన్నో అవార్డులు అందుకొని, నేడు ఆస్కార్ అవార్డు నందుకోవడం ఆనందంగా ఉందని ఎంపిపి దావు వినోద అన్నారు. గ్రామ ఖ్యాతితో పాటు మండల, జిల్లా, రాష్ట్ర, దేశ ఖ్యాతి చాటారని వారు అభినందించారు.







# మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా పెండ్యాల మమత

## వైస్ చైర్మన్‌గా రాధారపు స్వామి

**కాటారం, మార్చి 13, ప్రభాతవార్త**

కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా పెండ్యాల మమత-మనోహర్ ను, వైస్ చైర్మన్‌గా రాధారపు స్వామి, డైరెక్టర్లను సోమవారం మార్కెట్ కమిటీ కార్యదర్శి కనక శేఖర్ ప్రమాణ స్వీకారం చేపించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి-రాకేష్, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్, బిఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మార్కెట్ కమిటీ పాలకవర్గం సమన్వయంతో ముందుకు సాగి అభివృద్ధి వైపు పయనించేలా కృషి చేయాలని పాలకవర్గాన్ని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత-మనోహర్, వైస్ చైర్మన్ రాధారపు స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అనుముల శంకర్, కొండగొర్ల వెంకటస్వామి, పెద్దింటి మల్లయ్య, కుమ్మరి జయలక్ష్మీ, గోనె ముకుందం, మండల లక్ష్మారెడ్డి, రేగొండ రాజేంద్రప్రసాద్, తుంగల సమ్మయ్య, ముదురుకోళ్ల రవి, ఎనుకొండ రాజిరెడ్డి, నరహరి విజయ్ సాగర్, నడిపెల్లి భారతి, పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి, మహదేవపూర్ ఏడిఏ, కాటారం సర్పంచ్ తోట రాధమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కొలువుదీరిన పాలకవర్గానికి పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యం**

**బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు**

మంథని నియోజకవర్గంలో అత్యధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యమని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు అన్నారు. సోమవారం కాటారం మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై మాట్లాడారు. నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పాలకులు బలహీన వర్గాలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అధికారం పదవుల కోసం సంఖ్యాబలం తక్కువ ఉన్నవారికే ఒకటో రెండో పదవులు ఇచ్చారన్నారు. సామాజిక వర్గ ఓట్లు వస్తాయనే తప్ప అట్టడుగు వర్గాల గురించి ఆలోచించలేదన్నారు. సంఖ్యాబలం ఉన్న కులాలను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇచ్చింది తామేనని అన్నారు. అవసరమైన విషయాలపై చర్చిస్తే బతుకులు బాగుపడుతాయన్నారు. మట్టిలో పుట్టిన గరీబు బిడ్డగా ఎమ్మెల్యేగా ఎన్నికైన చరిత్ర తనకుందని అన్నారు. చరిత్రహీనుల గురించి అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కాంగ్రెస్ వెలుగు చూడదని చీకట్లోనే ఉండాలని కోరుకుంటుందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్ని రోజులు అనేక కష్టాలు ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీలో మాత్రం పార్టీ కోసం పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, అర్హతకు తగిన పదవులు అందుతాయన్నారు. ప్రతి నాయకునికి, కార్యకర్తకు ఓపిక, సహనం వారి గొప్పతనానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. దుద్దిళ్ల కుటుంబాన్ని నమ్మితే కష్టాలు తప్పవని, పని చేసే నాయకుడు ఎవరో, మాటలతో మభ్యపెట్టే నాయకుడు ఎవరో గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, కాళేశ్వర ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు, బిఆర్ఎస్ యూత్ డివిజన్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ డివిజన్ మహిళ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేదారి గీత, సౌజన్య, మహదేవపూర్ ఎంపిపి రాణిబాయి, కాళేశ్వరం ఎంపిటిసి, సర్పంచ్ మమత, వసంత, బిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు ఎలుబాక సుజాత, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశసంపదను దోచుకున్న దొంగలు బిజెపి నాయకులు

**ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్ :**

ప్రజలు కూడబెట్టుకున్న దేశసంపదను దోచుకుంటున్న అసలైన దొంగలు బిజెపి నాయకులని దేశసంపదను దోచిన దొంగ ప్రధాన మంత్రి దోస్త్ అని ఇద్దరు కలిసి ఒకే ప్రయాణం చేస్తారని, ఎమ్మెల్యేలను గొర్రెల్లా కొనాలనిచూసి అడ్డంగా దొరికిన దొంగలు బిజెపివాళ్లని మంత్రి సత్యవతి రాథోడ్ బిజెపిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రామచంద్ర పిళ్లెను చిత్రహింసలు పెట్టి తప్పుడు వాంగ్మూలం ఇప్పించారని ఆరోపించారు. కెసిఆర్ కుటుంబంపై తరుణ్ చుగ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కితీసుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చెయ్యలేదని , బయ్యారంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు, ములుగులో గిరిజన యూనివర్సిటీ, కాజీపేటలో కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటు చెయ్యకుండా దొంగ మాటలు చెప్పిన దొంగలు బిజెపి నాయకులని, వారికి మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో తిరిగే హక్కులేదని అన్నారు. బండి సంజయ్ మాటలు హేయనీయం. ఆడపిల్లల పట్ల అలా తప్పుగా మాట్లాడితే కర్రుకాల్చివాత పెడతామని హెచ్చరించింది. స్కాంలు చేసిన వాళ్లను బిజెపిలో చేర్చుకుని కేసులు మాఫీచెయ్యడం బిజెపి అలవాటు చేసుకుందని, కాని బిజెపి ఉడత ఊపులకు బిఆర్ఎస్ బయపడదని ప్రజలు మావైపేఉన్నారని వచ్చే ఎన్నికల్లో తాము 103 స్థానాలు గెలుస్తామని స్పష్టంచేశారు. గిరిజనులను దగాచేసిన ఘన చరిత్ర బిజెపిదన్నారు. గిరిజనులకు రిజర్వేషన్, గ్రామపంచాయతీలు మౌళిక వసతులు కల్పించిన చరిత్ర కెసిఆర్‌ది అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపెల్లి రవిందర్‌రావు, జడ్‌పి చైర్మన్ కుమారి అంగోత్ బిందు, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్ తదితరులు ఉన్నారు.

# నిముషం ఆలస్యమైనా నో ఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి..)



ఈసందర్భంగా జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 18సెంటర్లు ఏర్పాటు చేసినట్లు, మొదటి సంవత్సరం 4480మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 4883 విద్యార్థులు మొత్తంగా 9363మంది విద్యార్థులు ఇంటర్మీడియట్‌ప రీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 8.30గంటలకు పరీక్షా కేంద్రాలకు అనుమతించడం జరుగుతుందని, ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబడదని, పరీక్షా కేంద్రంలోనికి మొబైల్‌ఫోన్, క్యాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకరావద్దని తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను అనుమతించబడునని తెలిపారు. జిల్లాలోప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసినట్లు ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు 9014448538 / 9490362648 అందుబాటులో ఉంటారని, సెంటర్లలో నిర్వహణ లోటుపాట్లపై ఎలాంటి సందేహాలు ఉన్నా ఈ కంట్రోల్ రూమ్‌లో సంప్రదించాలని, అలాగే విద్యార్థులకోసం ఒత్తిడి జయించడానికి టెలిమానస్ అనే టోల్‌ఫ్రీ నంబర్ 14416 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ విధించి పరీక్షలు జరుగు సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకోసం ప్రత్యేక బస్సు సౌకర్యాలు కల్పించాలని, పరీక్షా కేంద్రాలలో సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని, ఫ్లయింగ్, సిట్టింగ్‌స్క్వాడ్, ప్రత్యేక అధికారులను ఇపసపటికే నియమించామని, పరీక్షలకు ఎలాంటి ఆటంకం లేకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్‌లో ఆర్డీవో సిహెచ్.మధుమోహన్, డీఐఈవో బి.శ్రీనివాస్, డీఎం అండ్ హెచ్‌వో డా.ఎ.మహేందర్, ఆర్‌టీవో శ్రీనివాసరావు, ఎన్‌పీడీసీఎల్ ఎస్సీ వేణుమాధవ్, ఆర్‌టీసీ డిఎం జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్ రజిత, సీఐ శ్రీనివాస్, పోస్టల్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# వాగ్దేవి కళాశాల రజతోత్సవం వేడుకలు

**మామునూర్ ప్రభాతవార్త మార్చి 13:**

ఖిలా వరంగల్ బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ వారు మార్చి 17,18 తేదీల్లో నిర్వహించే కళాశాల రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వాణి దేవి తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థులకు ఇదే మా ఆహ్వానంగా భావించాలని ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరై రజతోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రకాశ్, వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రసాద్ రావు, డీన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డా.శశిధర్, కన్వీనర్ డా.శ్రీనివాసులు, కో కన్వీనర్లు డా.శ్రవన్, సంతోష్, కోఆర్డినేటర్లు డా.శ్రవణ్, డా.మురళి, విజయ్, వేణు గోపాల్, రియాజ్, సతీష్, శ్వేత, జరీనా బేగం, డా.అజయ్ వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు వస్తా యని ఎంపిపి కాట్ల కోమల భద్ర య్య అన్నారు. మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో విద్యార్థు లకు సోమవారం స్టడీ ల్యాంపులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడూత విద్యార్థులు పరీక్షల సమయంలో ఇబ్బందులు పడకుండా ఉండాలని స్టడీ ల్యాం పులు పంపిణీ చేస్తున్నామ న్నారు. గ్రామంలో విద్యుత్ సరఫరా అంతరాయం జరిగినప్పుడు స్టడీ ల్యాంపులను వాడుకోవాలన్నారు. వార్షిక పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు వందశాతం వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. 10/10 జీపీ వచ్చే విధంగా నిరం తరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు దుర్గాప్రసాద్, సర్పంచ్ పెండ్యాల మమత రాజు, ఎంపిటిసి మమత మోహన్, ఉపసర్పంచ్ జంగరాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



### రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య

రఘునాథపల్లి, మార్చి13 ప్రభాతవార్త :

రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపల్లి మండలకేంద్రానికిచెందిన పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించే మద్దెబోయిన సాంబయ్య కుమారుడు రాజు (37) గత కొంతకాలం నుంచి మతిస్థిమితం సరిగా లేకుండా కనిపిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 3గంటల సమయంలోరాజు ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లినట్లు స్థానికుల సమాచారం. మండలంలోని గోవర్ధనగిరి-ఇప్పగూడెం గ్రామాల మధ్య గోవర్ధనగిరి దర్గా వెనుక ఉన్న రైల్వే ట్రాక్ వద్ద మధ్యాహ్నంసమయంలో సికింద్రాబాద్ వైపు వెళ్లే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నట్లు తెలిసింది.

### మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

లింగాలఘణపురం, మార్చి13 ప్రభాతవార్త :



ప్రేయసి ఆత్మహత్యాయత్నం చేసిందనే మనస్థాపంతో ప్రియుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన లింగాలఘణపురం మండలం వనపర్తి శివారులో సోమవారం జరిగింది. సంఘటనకు సంబంధించి మృతుడి తండ్రి చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ బోగం ప్రవీణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని మర్రితండాకు చెందిన అంగోత్ భాస్కర్ ప్రేమ విషయంలో తన ప్రియురాలు సోమవారం ఉదయం ఆత్మహత్యాప్రయత్నం చేసిందనే మనస్తాపంతో వనపర్తి శివారులో మధ్యాహ్నం సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈసంఘటనపై మృతుడి తండ్రి సురేష్‌కు కుమారుడి ఆత్మహత్య విషయమై సమాచారం అందించగా తెలుసుకుని సంఘటనపై లింగాలఘణపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

### అనారోగ్యంతో పారిశుధ్య కార్మికుడు మృతి

చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త



అనారోగ్యంతో పారిశుధ్య కార్మికుడు మృతి చెందిన సంఘటన మండ లంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో సోమవారం నెలకొంది. గ్రామానికి చెందిన అరుకాల రాజు(32) అనే వ్యక్తి స్థానిక గ్రామపంచాయతీలో గత పది సంవత్సరాల నుండి పంచాయతీ కార్మికుడిగా పని చేస్తున్నాడన్నారు. కాగా ఇటీవలే ఆసుపత్రిలో అనారోగ్యానికి గురయ్యాడన్నారు. సరైన ఆర్థిక స్థోమత లేక మెరుగైన చికిత్స చేయించుకోలేక ఆరోగ్యం విషమించి మృతి చెందాడన్నారు. కాగా మృతుడి తల్లిదండ్రులు గతంలోనే అనారోగ్యంతో మృతిచెందారన్నారు. ప్రస్తుతం మృతుడికి ఒక సోదరి ఉందన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేక దేరా గుడిసెలోనే నివాసం ఉండేవాడన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి తగిన ఆర్థిక సహాయం అందించి బీమా డబ్బులు, ప్రభుత్వం నుండి సహకారం అందేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పది వార్షిక పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలి

**-అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి.గణేష్**

ములుగు జిల్లా ప్రభాతవార్త:



పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి.గణేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ 10వ తరగతి పరీక్షలపై సంబంధిత శాఖ అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ 10వ తరగతి పరీక్షల నిర్వహణకు చేపట్టవలసిన పనులను సమీక్షిస్తూ, వచ్చే ఏప్రిల్ 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను అధికారులు పరస్పర సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 115 ఉన్నత పాఠశాలలకు సంబంధించి 21 పరీక్షా కేంద్రాల ద్వారా 3170 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ పనిచేస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షకు ముందు, తరువాత పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలని, టాయిలెట్స్ సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే నీటి పారుదల శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పోలీసు శాఖ ప్రశ్నా పత్రాల స్ట్రోరేజీ, తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. పరీక్ష అనంతరం పరీక్షా పత్రాల తరలింపు ప్రక్రియను పోస్టల్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పరీక్షలు ప్రారంభమై ముగిసేంత వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వైర్లెస్ సెట్‌తో ఒక అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని జిల్లాలో ఏర్పాట్లు చేసిన 2 రూట్లలో ప్రశ్నా పత్రాల పంపిణీ, జవాబు పత్రాలు భద్రపరచు సమయంలో రెవెన్యూ, పోలీసు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, పరీక్ష నిర్వహించే రోజులలో పరీక్షా కేంద్రాల వద్ద జీరాక్సు సెంటర్లు మూసివుంచేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. వైద్య అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్స్, హెల్త్ కిట్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయానికి విద్యార్థులు సకాలంలో హాజరయ్యేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా అధికారులు ముందస్తు కార్యాచరణతో రూట్ మ్యాపుల ఏర్పాట్లు ద్వారా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంఇ అంతరాయాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా పరీక్ష కేంద్రాలలో పరీక్షలు పూర్తి అయ్యే వరకు విద్యుత్ సౌకర్యం ఉండేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణను చెక్ లిసుట ప్రణాళికతో దిగ్విజయంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆడిషనల్ ఎస్పీ ఏఆర్.సదానందం, రామమూర్తి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్, డిఈ విద్యుత్ శాఖ నాగేశ్వరరావు, డిఎంటీఏస్ ఆర్టీసీ శంకర్, ఏసీజీఈ జయదేవ్ డిపిఆర్ఓ రఫీక్, కలెక్టరేట్ సూపరిండెంట్ రవీందర్, వైద్యశాఖ డెమో అధికారి తిరుపతయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జల్లి పాఠశాలలో స్వయం పాలన దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త

మండలంలోని జల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాటాలు బోధించడం ఎంతో ఆకట్టుకుంది. హెచ్ఎంగా బోడ సురేష్, డీఈవోగా అద్దూరి రవన, దమయంతి తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఇందులో ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సరళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

నెక్కొండ, మార్చి 13, ప్రభాతవార్త

విద్యుత్‌షాక్‌తో రైతు మృతిచెందిన సంఘటన మండలంలోని పిట్టకాలబోడుతండాలో చోటుచేసుకుంది. భూక్య జవహర్‌లాల్(60) వారి మొక్కజొన్న చేనుకు నీళ్లు కట్టుటకు బావి దగ్గరకు వెళ్లి కరెంటు మోటార్ ఆన్ చేసే సమయంలో మోటార్ సర్వీస్ నెంబర్ 254 దగ్గర ప్రమాద వశాత్తు కరెంటు షాక్ తగిలి భూక్య జవహర్‌లాల్ అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని భార్య భూక్య విజయ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు నెక్కొండ ఇంచార్జి ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

## రైలుబండి కింద పడి వ్యక్తి మృతి

నెక్కొండ, మార్చి 13, ప్రభాతవార్త

గుర్తు తెలియని వ్యక్తి రైలు క్రింద పడి మృతి చెందిన సంఘటన నెక్కొండ ఎలుగూరు రైల్వే స్టేషన్ మధ్య నెక్కొండ ఎంఆర్వో కార్యాలయం సమీపంలో గుర్తుతెలియని రైతుబండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు తల మొండెం వేరై చనిపోయినట్లు అతడు గోదుమ రంగుపుల్‌షర్ట్, తెలుపురంగుదోతి ధరించి ఉన్నాడు. తెల్లని వెంట్రుకలు, తెల్లని గడ్డం, మీసాలు కలిగి ఉన్నాడు. మృతుడు 5'6" ఎత్తు, చామన ఛాయా, కోళ ముఖం. మృతుని కుడి భుజంపై పుట్టుమచ్చ కలదు. చనిపోయిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు గాని, గుర్తింపు కార్డులు లేవు. శవాన్ని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ మార్చురీ రూమ్‌లో భద్రపరిచినట్లు చనిపోయిన ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్ 9959425483. 9440627532 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## మొల్లమాంబ జయంతి ఉత్సవాలు

నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త

పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆత్మకూరి మొల్లమాంబ జయంతి శాలివాహన కుమ్మర్ల సంఘం మండల అధ్యక్షుడు చిలువేరు కొమ్మాలు అధ్యక్షతన నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి వారు మాట్లాడుతూ కుమ్మరి కులంలో 1940 మార్చి 13న జన్మించి అనగారిన వర్గాల నుండి గొప్ప తెలుగు మహిళా కవయిత్రిగా సమాజ సేవలో ముందున్నారని అందరి మన్ననలను పొందాలని గర్విస్తూ ఆనంద వ్యక్త పరుస్తూ యువత అనేక విషయాలలు రాణిస్తూ అందరి మన్ననలు పొందుతూ కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ





కార్యక్రమంలో కందికొడ తిరుపతి, చిలువేరు కుమారస్వామి, చిలువేరు వెంకటేశ్వర్లు, ఒడెల చంద్రయ్య, సారంగం, శివ, పర్శ రాములు, రవి, విజయ్, కృష్ణలు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## గిరిజన గురుకులాల్లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం


కాటారం, మార్చి 13, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం (బాలుర)గిరిజన గురుకుల పాఠశాల, కళశాల యందు ఏఎన్ఎం పోస్టు, గిరిజన గురుకుల(బాలికల) పాఠశాల, కళశాలలో స్టాఫ్ నర్స్ పోస్టులు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీలు ఉన్నట్లు జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల ఆర్‌సిఓ ఏ.వి. రాజ్యలక్ష్మీ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఏఎన్ఎం పోస్టు కోసం విద్యార్హత ఎస్ఎస్‌సీ మరియు 1 1/2 ఏఎన్ఎం ట్రైనింగ్ కోర్స్ పూర్తి చేసి ఉండాలని, స్టాఫ్ నర్స్ పోస్ట్ కోసం బిఎస్‌సీ(నర్సింగ్) లేదా ఇంటర్ పాసై 3 1/2సంవత్సరాల నర్సింగ్ కోర్స్ చేసి ఉండాలని తెలిపారు. దరఖాస్తులను నేటి నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని స్థానిక ఎస్టీ అభ్యర్థుల నుండి ఈనెల 21 సాయంత్రం 5గంటల వరకు ఆర్‌సిఓ కార్యాలయం మహబూబాబాద్ నందు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. మెరిట్ ప్రాతిపదికన నియామకాలు చేపట్టనున్నట్లు వారు వెల్లడించారు. కావున ఇట్టి అవకాశాన్ని అర్హత ఉన్న ఎస్టీ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు ఛలో వరంగల్‌ను విజయవంతం చేయాలి

**-కార్యానిర్వాహక అధ్యక్షులు నాగుల తిరుపతి రెడ్డి**

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త



నేడు హన్మకొండ విద్యుత్ భవన్ ముందు ధర్నా చేయుటకు ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్‌పిడిసిఎల్ 1 డిస్కోమ్ కంపెనీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగుల తిరుపతి రెడ్డి సోమవారం పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యోగులు, విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల 2022సంవత్సరానికి సంబంధించిన వేతన సవరణ, విద్యుత్ ఆర్జిన్ ఉద్యోగులకు బ్రిటీష్ కాలం నాటి 1946స్టాండింగ్ అడ్జెస్టింగ్ సర్వీస్ రూల్ రద్దు చేయాలన్నారు. విద్యుత్ ఉద్యోగుల 29న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం ధర్నాలో పాల్గొనేందుకు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. వారితో పాటు కంపనీ వైస్ ప్రసిడెంట్ రాంరెడ్డి, ట్రాన్స్‌కో నాయకులు కె.రాజన్న, మూర్తి, కంపనీ నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌కి ఫోన్ నంబర్ లింక్ చేసుకోవాలి

**-మండల వ్యవసాయాధికారి కె.సతీష్**

మహముత్తారం, మార్చి 13, ప్రభాతవార్త

పిఎం కిసాన్ డబ్బులు గతంలో బ్యాంక్ ఖాతాలో పడి, ప్రస్తుతం బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమకాకుండా ఉన్న రైతులు ఆధార్‌కి తమ ఫోన్ నంబర్‌ను లింక్ చేసుకోవాలని మహముత్తారం మండల వ్యవసాయాధికారి కె.సతీష్ తెలిపారు. అదేవిధంగా ఒకే ఫోన్ నంబర్‌ను ఇద్దరు వ్యక్తులు లింక్ చేసుకోవద్దని సూచించారు. ఎవరి ఆధార్‌కి వారి ఫోన్ నంబర్‌ను మాత్రమే లింక్ చేసుకోవాలన్నారు. ఆధార్ కేంద్రంలో రైతులు తన వేలిముద్రలు, ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలని(ఆధార్ కేంద్రంలో అప్‌డేట్ చేసుకున్న పత్రాన్ని చూపించి) వ్యవసాయాధికారి సతీష్ తెలిపారు.

## మిషన్ అంత్యోదయ అన్‌లైన్ యాప్ సర్వేపై శిక్షణ

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన మిషన్ అంత్యోదయ అన్‌లైన్ యాప్ ద్వారా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులకు ఆప్ డే ట్రైనింగ్ ప్రోగ్రాం, ఎంజిఎన్ఆర్‌ఇజియస్ పనులపై రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, ఏపిఓ ఎన్.వెంకన్న, ఆసీ మంగిలాల్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఆపరేటర్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సూరారంలో హత్ సే హత్ జోడో యాత్ర ప్రారంభం

**-వరంగల్ డిక్లరేషన్ ప్రతులను విడుదల చేసిన శ్రీధర్‌బాబు**

మహదేవపూర్(కాటారం), మార్చి 13, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో హత్ సే హత్ జోడో యాత్రలో ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీధర్‌బాబు జెండాను ఆవిష్కరించిన అనంతరం హత్ సే హత్ జోడో యాత్రను సోమవారం ప్రారంభించారు. వరంగల్ డిక్లరేషన్ ప్రతులను విడుదల చేసి ఇంటింటికి కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అలాగే రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ రైతు భరోసా, భూమి ఉన్న రైతులతో పాటు, కౌలు ఏడాదికి ఎకరాకు రూ.15వేలు, భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేలు అందిస్తామని తెలిపారు. ధరణి ఫోర్టల్ రద్దు చేస్తామని ప్రకటించారు. పోడు రైతులకు పట్టాల పంపిణీ, రైతు కూలీలు, భూమి లేని రైతులకు సైతం రైతు భీమా పథకం వర్తింపు చేస్తామని వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలు, అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కేసిఆర్ పాలనలో తెలంగాణ రైతులు దగాపడ్డారన్నారు. తెలంగాణ రైతుకి పూర్వవైభవం తెచ్చేలా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులని ఆదుకుంటామని శ్రీధర్‌బాబు అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీలపల్లిలో ఘనంగా లక్ష్మీదేవర బోనాలు

మహముత్తారం, మార్చి 13, ప్రభాతవార్త



ఆదివాసీ నాయకపోడ్ కులస్థుల ఆరాధ్య దైవమైన లక్ష్మీ దేవర బోనాలు సోమవారం అంరంగ వైభవంగా జరిగాయి. మహాము త్తారం మండలంలోని జీలపల్లిలో గ్రామస్థులు ప్రతి ఇంటి నుండి డప్పుచప్పుళ్ళ, మంగళ వాయిద్యాలతో లక్ష్మీదేవర ఆలయానికి చేరుకొని బోనాలతో భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా లక్ష్మీదేవర వద్ద పట్నాలు వేసుకొని తమ మొక్కులను సమర్పించుకున్నారు. శివసత్తుల పూనకాలతో లక్ష్మీదేవర ఆలయం ప్రాంగణం తులతూగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొడపర్తి మల్లిక-సత్యనారాయణ, విద్యా కమిటీ ఛైర్మన్ గుర్సింగ మహేష్, ఆలయ పూజారులు, ప్రజలు పాల్గొన్నారు.

## లేప్రసీపై వైద్య సిబ్బందికి అవగాహన

మహముత్తారం, మార్చి 13, ప్రభాతవార్త

మహముత్తారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్టేట్ శాంపిల్ సర్వే యూనిట్ నల్లకుంట(హైదరాబాద్) జూనియర్ మెడికల్ అధికారిణీ డాక్టర్ డి.సంతోష్ లతా ఆధ్వర్యంలో ఎల్‌సీడీసీ సర్వే డిసెంబర్ 2022నుండి 24డిసెంబర్ 2022వరకు జరిగినా ఎల్‌సీడీసీ సర్వేలో క్షేత్ర స్థాయిలో ఆశా కార్యకర్తలు అనుమానిత లేప్రసీ కేసులను గుర్తించినట్లు తెలిపారు. మెడికల్ అధికారి డాక్టర్ ఎన్.సందీప్ ఎల్‌సీడీసీ సర్వేలో గుర్తించిన అనుమానిత లేప్రసీ కేసులను స్క్రీనింగ్ చేశారు. ఈస్క్రీనింగ్‌లో 3నూతన ఎమ్‌బీ కేసులను గుర్తించినట్లు తెలిపారు. అనంతరం లేప్రసీ పైన వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. వారితో పాటు డాక్టర్ ఎ.మల్లయ్య(పిఎంఓ), సిహెచ్ఓ విద్యాసాగర్, ఎపీఎంఓ కే.లూర్థమ్మ, టీ.అరుణ, ఇ.లోకేందర్, కే.నర్సింహరెడ్డి, కె.కోమల, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## కస్తూరిభాలో ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త



భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం కాటారం మండలకేంద్రంలని కస్తూరిభా బాలికల పాఠశాలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం ప్యాక్స్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. అనంతరం పది, ఇంటర్ విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కస్తూరిభా పాఠశాల ఎస్ఓ చల్ల సునీత, దబ్బెట రాజేష్, దుర్గం మల్లయ్య, డోలి అర్జయ్య, చీర్ల బాపురెడ్డి, బొడ్డు ఆశయ్య, జాడీ శ్రీశైలం, గోగు రాజేష్, కొండ రాము తదితరులు పాల్గొన్నారు.



# వరి రైతులను ఆదుకోవాలి

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త



మండలంలో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యాన్ని విక్రయించి మూడు నెలలు గడుస్తున్నా రైతులకు డబ్బులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్న సెంటర్ నిర్వాహకులు, రైస్ మిల్లర్లపై చర్యలు తసీఉకోవాలని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య డిమాండ్ చేశారు. మండలంలోని లక్ష్మీపూర్, మల్లారం, విలాసాగర్ గ్రామ రైతులతో కలిసి ప్రజావాణీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు వినతి పత్రాన్ని అందజేశారు. సుమారు 100మంది రైతులకు 4000క్వింటాళ్ల ధాన్యానికి డబ్బులు రావాల్సి ఉండగా సెంటర్ నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో రైతుల పరిస్థితి ఆగమ్మగోచరంగా మారింది. జాయింట్ కలెక్టర్ తదితర అధికార యంత్రాంగం పొంతన లేని సమాధానాలతో రైతుల ఆందోళనలో కలెక్టర్‌ను ఆశ్రయించినట్లు ఎంపిపి తెలిపారు. సీజన్ ముగిసి మూడు నెలలు కావస్తున్న నగదు రాకపోవడంతో అప్పులు చెల్లించేందుకు డబ్బులు లేక రైతు మరింత అప్పుల పాలౌతున్నాడని, పిల్లల ఫీజులు కట్టడానికి డబ్బులు లేవని వరి రైతులు కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా జాయింట్ కలెక్టర్, సివిల్ సప్లై అధికారులను పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకొని, వారం రోజుల్లోగా రైతు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపిటీసీలు బాసాని రవి, మహేష్ రవీందర్ రావు, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం : చీఫ్‌విప్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ, ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళల కొరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని చేపట్టి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా మహిళ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వారోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ



కార్యక్రమం చేపట్టిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వినూత్నంగా చేయడం ఆనవాయితీ అన్నారు. అందులో భాగంగానే సహకార మాసోత్సవాలు ఘనంగా జరుపుకున్నాము. సంఘటిత, అసంఘటిత కార్మికులను ఏకం చేశాం. కార్మిక లోకానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఎండగట్టామన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక భవనాలు కడుతున్నామంటే అది మన పశ్చిమ నియోజకవర్గ ప్రజల విజయమే అన్నారు. అదే మాదిరిగా డిసెంబర్ 9 దీక్షదివాస్ కార్యక్రమాన్ని వారం రోజుల పాటు నిర్వహించుకున్నాం. కవులు, కళాకారులు, మేదావులు, జర్నలిస్టులు, సీనియర్ సిటిజన్లను తన్కరించుకున్నామన్నారు. కల్వకుంట్ల కవితకు స్థాపించిన తెలంగాణ జాగృతి భారత జాగృతి మారడం... దేశవ్యాప్తంగా ఉన్న మహిళల కోసం కవిత కొట్లాడడం బిజెపి పార్టీకి నచ్చట్లేదు. 33 శాతం రిజర్వేషన్ కోసం డిల్లీలో పోరాటం చేస్తుంటే బిజెపికి వణుకు పడుతోందన్నారు. అందుకే కల్లకుంట్ల కవితను మానసికంగా వేదించడం కోసం దర్యాప్తు సంస్థలను వేటకుక్కల మాదిరిగా ఉసిగొలుపుతున్నామన్నారు. బిజెపి వ్యతిరేకంగా కవిత ఎక్కడ దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేస్తుందనే భయం పట్టుకుంది. అందుకే ఈడీ ముసుగులో విచారణ చేస్తున్నామన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ అందించిన పూర్వ విద్యార్థులు

రాయపర్తి, మార్చి 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు 1992-1993వ సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం వారు చదువుకున్న పాటశాల అభివృద్ధి కోసం హెచ్‌పి ప్రింటర్, స్కానర్, కాపియర్‌ను ఎన్ఆర్ఆర్ ఇన్ఫ్రా ఎండి పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవికి అందజేశారు. సందర్భంగా పూర్వ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులు గాదె రవీందర్‌రెడ్డి, చెరుకు రవి, మహ్మద్ యూసుఫ్‌కుమార్, రమేష్, మచ్చ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త



భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం మార్కెట్ కమిటీ హల్ కాటారంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్, బిఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, నియోజకరవ్గ మహిళా ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య, కాటారం తోట రాధమ్మలు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాళ్లు ఎలుబాక సుజాత, ఒడేటి స్వప్న, పంతకాని చంద్రకళ, నాయకురాళ్లు అన్నమనేని అరుణ, ఐత శకుంతల, మమత, నాగమణి, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, కాళేశ్వరం ఎంపిటీసీ రేవెల్లి మమత పాల్గొన్నారు.

## ఆస్కార్ అవార్డు గెలుచుకున్న త్రిబుల్ ఆర్ చిత్ర యూనిట్‌కు అభినందన

### - మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

నాటు నాటు పాట తెలంగాణ సినిమాని, సంస్కృతిని విశ్వ వ్యాప్తం చేసిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. నాటు నాటు పాట రాసిన చంద్రబోస్, పాడిన రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవలకు, నేపథ్య సంగీతం అందించిన కీరవాణి, డైరెక్టర్ రాజమౌళిలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. నాటు నాటు పాట ప్రపంచాన్ని ఆకర్షించడానికి కీలక భూమిక వహించిన కథానాయకులు రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్ కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్‌ను మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా చంద్రబోస్ మా ఉమ్మడి వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ కావడం గర్వించదగిన విషయం అన్నారు. అలాగే ఆస్కార్, బరలో బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిమ్స్ కేటగిరిలో గెలిచిన మరో సినిమా ఎలిఫెంట్ విష్పరర్స్ చిత్ర యూనిట్‌ని కూడా ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభినందించారు. తెలంగాణ వచ్చిన తర్వాత, సీఎం కేసిఆర్ ప్రోత్సాహంతో తెలుగు సినీ పరిశ్రమకు అన్ని విధాలుగా అండదండలు పుష్కలంగా లభిస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులోనూ ఇంకా మంచి సినిమాలు తీసి ప్రపంచ ఖ్యాతిని తెలంగాణకు, తద్వారా దేశానికి అందేలా కృషి చేయాలని మంత్రి ఎర్రబెల్లి ఆకాక్షించారు.

## డబుల్ ఇంజన్‌తో పని లేకుండానే డబుల్ ప్రతిభ

### సీఎం కేసీఆర్ దార్శనిక పథకం

### పల్లె ప్రగతి ద్వారానే సాకారం: ఎర్రబెల్లి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్ర కీర్తి కిరీటంలో మరో కలికితురాయి వచ్చి చేరింది. ఇప్పటికే అనేక అవార్డులు, రివార్డులు, రికార్డులతో దేశానికే ఆదర్శనంగా నిలిచిన తెలంగాణకు మరోసారి అవార్డు పంట పండింది. దేశంలో ఒడిఎఫ్‌ప్లస్‌లో మన రాష్ట్రమే నెంబర్ వన్‌గా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 4వ తాజా (మార్చి 12, 2023) సర్వేల్లో మరోసారి తెలంగాణ ప్రతిభ తేటతెల్లమైంది. ఓడిఎఫ్‌ప్లస్ గ్రామాలు, ఇండ్ల విభాగాల్లో 100 శాతం స్వచ్ఛత కనబరిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ సర్వే లోనూ 100 శాతం స్వచ్ఛతను నమోదు చేసింది. దేశంలో అత్యధిక టాయిలెట్స్ ఉన్న ఐదు రాష్ట్రాల్లో మొదటి స్థానంలో తెలంగాణ నిలిచింది. అయితే ఇదంతా కేవలం 9 ఏళ్లలోపే జరిగింది. ఇంత తక్కువ కాలంలో అత్యంత ప్రతిభ కనబరిచన తెలంగాణ ఈ మైలు రాయిని దాటం విశేషం. ఇదిలా ఉండగా, మన పల్లె సీమలు మరోసారి దేశానికి ఆదర్శంగా నిలిచాయి. డబుల్ ఇంజన్‌తో పని లేకుండానే డబుల్ ప్రతిభను ప్రదర్శించాయి. ఇదే విషయాన్ని వ్యక్తం చేస్తూ, డబుల్ ఇంజన్‌కు, డబుల్ పని చేస్తున్న సర్కార్లకు ఇదీ తేడా... అంటూ మంత్రి హరీష్‌రావు ట్వీట్ చేశారు. తెలంగాణ పంచాయతి రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖను, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆయన టీమ్‌ను అభినందించారు.




## ఫాతిమామాత ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



కాజీపేట ఫాతిమా మాత ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాలని, అదిలాబాద్ పీఠాధిపతి బిషప్ అంతోనిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ డయాసిస్ సంబంధించి 11 జిల్లాల నుండి వచ్చిన ఫాదర్లకు, సిస్టర్లకు, క్రైస్తవ విశ్వాసులకు ఫాతిమామాత పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పాదర్ కొలంబో మెడికల్ కళాశాల వచ్చినందుకు యజమాన్యానికి అభినందనలు దీని ద్వారా వైద్య రంగంలో మంచి సేవలు చేస్తూ ముఖ్యంగా పేదవారికి ఆదుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## నకిరేకల్ ఎమ్మెల్యే పై కేసు నమేదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

రాయపర్తి, మార్చి 13, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సతీమణి, బిజెపి నాయయకుల సతిమనులపై అనుచిత వ్యాఖ్యలు చేసి,బిజెపి నాయకుల మనోభావాలను కించపర్చిన బీఆర్ఎస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే లింగయ్య పై కేసు నమేదు చేయాలని సోమవారం బిజెపి నాయకులు




స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి (కె ఎస్ ఆర్), బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు వడ్లకొండ రవి, యువ మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె అనిల్, ఎస్సీ మోక్ష జిల్లా నాయకులు రఘుపతి, యువ మోర్చా మండల నాయకులు మంచాల సుమన్, భాస్కర్, శివనేత్ర తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బీమా చెక్కు అందజేత

రాయపర్తి, మార్చి 13, ప్రభాతవార్త

మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సంకినేని నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారికి పార్టీ సభ్యత్వం ఉన్నందున పార్టీ బీమా నుండి రెండులక్షల రూపాయలు విలువ గల బీమా చెక్కును మృతుని భార్య సంకినేని శిరీషకు సోమవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభిశృద్ధిఅండ్ ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూస మదు, సంకినేని నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సొమ్ముకు పట్టిన ఎమ్మెల్యే రాజకీయ గ్రహణం వీడాలి

**- కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు ముత్తినేని వెంకటేశ్వర్లు**



**నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త**

గత సంవత్సరం వడగళ్ల వానతో జరిగిన విపత్తులో నర్సంపేట నియోజకవర్గంలో రైతులకు జరిగిన పంట నష్టానికి గాను నష్టపరిహారం రెండు కోట్ల రూపాయలు కలెక్టర్ ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసినప్పటికి నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయ ఒత్తిడి మేరకే రైతుల ఖాతాలో ఇప్పటి వరకు డబ్బులు వేయలేదని నర్సంపేట కిసాన్ సెల్ అధ్యక్షులు ముత్తినేని వెంకటేశ్వర్లు అన్నారు. నేడు మాదన్నపేట శివాలయం వద్ద రైతుల పంట నష్టపరిహారంపై పెద్ది రాజకీయ గ్రహణం విడాలని నవగ్రహాల పూజ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు ముత్తినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు రావాల్సిన నష్టపరిహారానికి నర్సంపేట ఎమ్మెల్యే గ్రహణం పట్టిందని అందుకే రైతుల బ్యాంకులో ఖాతాలో పడకుండా నిలుపుదల అయిందని దుయ్యబట్టారు. గత సంవత్సరం 2022 జనవరి మొదటి వారంలో నర్సంపేట నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వడగళ్ల వర్షాలు కురిసి మొక్కజొన్న, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా నష్టపోవడంతో జనవరి 18న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారి అందరు వచ్చి నష్టపరిహారాన్ని అంచనావేసి సంవత్సరం తర్వాత రెండు నెలల క్రితం పంటల నష్టపరిహారాన్ని జిల్లా కలెక్టర్ ఖాతాలో వేయగా రైతులకు రావాలసిన నష్టపరిహారం ఉమ్మడి జిల్లాలో 24వేల ఎకరాలు నష్టం జరగగా ప్రభుత్వం నుండి 17 కోట్ల రూపాయలు మంజూరు కాగా మూడు నెలల క్రితమే వరంగల్ జిల్లా కలెక్టర్ అకౌంట్లో ప్రభుత్వం జమ చేసినప్పటికీ రైతులకు అందించలేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. నియోజజకవర్గంలో 3200 ఎకరాలలో మిర్చి పంట నష్టపోగా ఎకరానికి 5400 చొప్పున ఒక కోటి 73లక్షల రూపాయలు 3265 మంది రైతులకు, 692 ఎకరాల మొక్కజొన్నకు ఎకరా ఒక్కంటికి 3333 రూపాయల చొప్పున 23లక్షల 60000 జిల్లా కలెక్టర్ అకౌంట్లో మొత్తం రైతుల నష్టపరిహారం సుమారుగా రెండు కోట్ల జమకాగా సంతోషపడ్డ రైతుల నోట్లో వెలక్కాయ పడ్డ చందంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయ గ్రహణంతో నిలుపుదల చేయడంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల వెంకన్న, కోరె సాంబయ్య, వేముల సారంగం, ఉత్తంకుమార్, కే.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో బాదిత కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు సోమవారం పరామర్శించారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో పంచాయతి సిబ్బంది కరెడ్ల రాజు, కాంగ్రెస్ కార్యకర్త కరెడ్ల రవి, తల్లి కరెడ్ల ఈరమ్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, ఉపసర్పంచ్ వీరన్ననాయక్, ఉపాధ్యక్షులు లావుడ్య వెంకన్న, స్వామి, పెద్దవీరు, వీరునాయక్, భూక్య సురేష్, భద్రయ్య తదితరులు ఉన్నారు.

**లింగగిరిలో....**

అలాగే లింగగిరి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త పసునూరి యాకయ్య అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్ గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్‌లు మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మాజీ సర్పంచ్ మాదారపు చంద్రయ్య, ఉపాధ్యక్షులు తాదబోయిన అశోక్, దాసరి మదు తదితరులు ఉన్నారు.

# దుగ్గొండి హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం



**దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త**

మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ప్రధానోపాధ్యాయురాలుగా తేజస్వి, ఈవోగా మౌతిక్, 25మంది విద్యార్థులు ఉపా ధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ మాట్లా డుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి భవిష్యత్ మార్గాలను చూపిస్తారన్నారు. క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు సతీష్‌కుమార్, వెంకట్‌రామిరెడ్డి, దేవేం దర్, ఎం.ఏ.అజీజ్, కిష్టయ్య, వీరభద్రయ్య, ఐల య్య, లీలావతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దొంతి



**నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త**

మండలంలోని ఆకులతండా గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ బానోతు రామునాయక్ బావమరిది వివాహానికి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ నాయక్, ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, చెన్నారావుపేట మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కూకట్ల శ్రీను, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్‌కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ దామెర రవి, రమణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, రతన్, బీమానాయక్, మూడు రవి, నల్ల తీగల శ్రీను, నర్సిహా, రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నల్లబెల్లి, మార్చి 13, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 1994 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. 29 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పూర్వ విద్యార్థి బొడ్డిరెడ్డిప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తూ వారి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ముందుగా ఆనాడు పాఠాలు బోధించిన అధ్యాపకులపై పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. వివిధ రంగాలలో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు ఒకరికి ఒకరు అప్యాయంగా పలకరించుకుంటూ భవిష్యత్ కార్యచరణ రూపొందించుకున్నారు. విద్యార్థులు ఆనాడు పాటించిన క్రమశిక్షణ, పట్టుదల వలన నేడు వివిధ రంగాల్లో ముందుకు పోతున్నారని నాటి జ్ఞాపకాలను పూర్వ ఉపాధ్యాయుల బృందం గుర్తుకు చేసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు ఎండి సర్వర్, ఉపాధ్యాయులు రిటైర్ ఎంఇవో దేవా, ఉపాధ్యాయులు విద్యాసాగర్, యాదయ్య, కొండయ్య, త్రిశూలం, పిట్టల శ్రీకాంత్, బద్రీనాథంలపూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కందుల శ్రీనివాస్‌గౌడ్, కొమ్ముక సంజీవ, కర్ర కృష్ణారెడ్డి, శివనాత్రి శ్రీనివాస్, పిట్టల ప్రవీణ్, మాలోతు గణపతి, కొండ్లె రమేష్, నాగెల్లి మధు, రవీంద్రచారి, ప్రభాకర్, గడ్డమీది రాముగౌడ్, మహేశ్వర్, శివాజీ, టెంకురాల రాజేశ్వర్‌రావు, రజిత, తహసీన్, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు నిరుపేదలకు వరం

**-అందత్వాన్ని నివారించేందుకే కంటివెలుగు**



**దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు నిరుపేదలకు వరం లాంటిదని స్థానిక సర్పంచ్ మోడెం విదాయసాగర్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో సోమవారం కంటివెలుగు కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వాన్ని నివారించేందుకు కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు. ప్రతి నిరుపేద కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనమాల, ఉపసర్పంచ్ కత్తి యాకాంబ్రం, గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాస్, స్టాఫ్ నర్సు నరేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఎన్ఎం ప్రేమలత, బుజ్జమ్మ, ప్రసన్న జ్యోతి, డాటా ఎంట్రీ ఆపరేటర్ ప్రవీణ్, చాణిక్య, అంగన్వాడీ టీచర్ అరుణాదేవి, కారొబార్ అశోక్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు విజయ, రమాదేవి, శారద పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి సర్పంచ్ కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

**చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ పేర్కొన్నారు. శ్రీధర్‌రెడ్డి గత కొంత కాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అదిష్టానం ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా ఇలానే వ్యవహరిస్తే పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు.

# పాటల రాణి... మన ములుగు రాణి..

**♦సామాజిక, జానపద పాటలు ♦తెలంగాణలో ఎన్నో ప్రదర్శనలు ♦ప్రతిభకు లెక్కలేనన్ని అవార్డులు ♦అమ్మ తొలిగురువు, కుటుంబ సభ్యు ప్రోత్సాహం ♦మరువలేనిది జానపద గాయని ములుగు రాణి**



**ములుగు, మార్చి 13, ప్రభాతవార్త :** పాటే ఆమెకు ప్రాణం..., పాటే ఆమెకు ఊపిరి... చిన్ననాటి నుండే పాటలతో సహవాసం... ఎన్నో సామాజిక, జానపద పాటలు పాడిన వైనం... ఆమె ప్రతిభను గుర్తించి లెక్కలేనన్ని అవార్డులు... ఆమె ఎవరో కాదు, ఆమె మన ములుగు రాణి. ఈ వారం ఆమె పై వార్త ప్రత్యేక కథనం. వివరాలలోకి వెళితే,, ములుగు జిల్లా ములుగు మండలంలోని కన్నాయిగూడెం గ్రామానికి చెందిన చిటమటల రాణి అలియాస్ ములుగు రాణి, లక్ష్మయ్య-కమలమ్మల చివరి సంతానం. చిన్ననాటి నుండే ఆమెకు పాటంటే ప్రాణం కావడంతో పాటలు పాడుతూ ప్రజలను చైతన్య పరుస్తుంది. ఆమె ప్రతిభను గుర్తించి పలువురు అవార్డులు అందజేసి సత్కరించారు. ఆమె తల్లి కమలమ్మ అరుణోదయ సాంస్కృతిక కళాకారిణి కావడం ఆమె పాడిన పాటలతో ప్రేరణ పొంది, రాష్ట్రంలో మంచి సింగర్ గా గుర్తింపు పొందింది. ములుగు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిగ్రీ వరకు చదివిన ములుగు రాణి ఎన్నో కార్యక్రమాల్లో పాటలు పాడి ప్రజలను చైతన్య పరుస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. ఆమె ప్రతిభను గుర్తించిన ప్రముఖ సింగర్ రేల విజయ్, పల్లె ప్రవీణ్‌లు ఆమెను ములుగు ప్రాంతంలో ప్రజలకు పరిచయం చేయడం జరిగింది. సింగర్, కండక్టర్ కోమల ద్వారా హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన గడప మల్లేశం మొదటి సారిగా తన యూ ట్యూబ్ చానల్ స్టూడియో రికార్డు ద్వారా పాడేందుకు చాన్స్ ఇచ్చాడు. ఆమె ప్రతిభను గుర్తించి 2001 లో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం రోజున నెల్లూరు లో సేవా భారతి అవార్డు ఇచ్చి సత్కరించారు. 2022 సంవత్సరంలో సముద్రాల ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సమాజ సేవా అవార్డు, పద్మభూషణ్ డా. నారాయణ రెడ్డి జయంతిని పురస్కరించుకొని సాహిత సేవా సమితి ఆధ్వర్యంలో అవార్డు, తాటికొండ లక్ష్మమ్మ స్మారక అవార్డుతో సన్మానించారు. క్రాంతి జ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థ నంది అవార్డు, నింగినేల మేము సైతం మరియు పిపిఆర్ కల్చరల్ ఆధ్వర్యంలో నీపదం- నా పదం జానపదం ప్రోగ్రాంలో అవార్డు లభించింది. తెలంగాణ ఫిలిం చాంబర్ ఆధ్వర్యంలో డా. రామకృష్ణ గౌడ్ అవార్డు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాయి శివాణి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో మధ్య ప్రదేశ్ కలెక్టర్ పరికిపండ్ల నరహరి చేతుల మీదుగా సత్కరించారు. కృతి ఫౌండేషన్ ఒంగోలు సాహితి సేవా రంగంలో జాతీయ పురస్కారం, కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన స్నేహం అవార్డు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ములుగులో సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సత్కారం, భద్రాచలం లో భద్రాద్రి కళాభారతి సాంస్కృతిక సంబరాలలో ఆత్మీయ సత్కారం, రూ. 5 వేలు నగదుతో సత్కారం, టి.ఆర్-9 యూ ట్యూబ్ చానల్ ములుగు రాణిని సన్మానించారు. ఈ సందర్భంగా సింగర్ ములుగు రాణి ప్రభాతవార్తతో మాట్లాడుతూ తనకు పాటలంటే మహా ఇష్టమని, మా అమ్మ ప్రేరణతో పాటలు నేర్చుకొని చిన్నప్పటి నుండి పాడుతున్నానని అన్నారు. తన మామయ్య పోశాలు, అక్కయ్యలు, అన్నయ్య రవి, కుటుంబ సభ్యుల సపోర్టు అధికంగా ఉందని తెలిపారు. తనకు పోలీసు కళా జాగృతిలో అవకాశం కల్పించి, నిరంతరం ప్రోత్సహిస్తూ వెన్నుదట్టి తన అభివృద్ధికి సహకరిస్తున్న రేల విజయ్, పల్లె ప్రవీణ్‌కు, కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు గడప మల్లేశ్‌కు, కండక్టర్, గాయని కోమలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**వెంకటాపూర్, మార్చి 13, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుగులోతు రాందేవ్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థి ఉపాధ్యాయులు మంచిగా ముస్తాబై వచ్చి పాఠశాలను సమర్ధవంతంగా నిర్వహించారు. 1 నుండి 4 వ తరగతి వరకు విద్యార్థులకు టైం టేబుల్ ప్రకారం బోధన చేశారు. ఒక్కరోజు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. తెలంగాణ టీచర్స్ యూనియన్, స్థానిక ఉపాధ్యాయులు, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ . సర్వర్ అహ్మద్, జనగాం భాను, టి. గాయత్రిలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుగులోతు రాందేవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా ఒక్కరోజు బోధించడంతో నిత్యం ఉపాధ్యాయులు విద్యాబోధన ఎలా చేస్తున్నారో అర్థం చేసుకొని విద్యార్థులకు బోధన చేయడం సంతోసంగా ఉందని తెలిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, స్వీపర్ చంద్రయ్య, రాజు, ఇంచర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఒక్కరోజు ప్రధానోపాధ్యాయురాలు నిత్య, ఉపాధ్యాయులుగా రాజేశ్, సంకీర్తన, సహజ, రాజేశ్వరి, మంతెన రాజు, సిద్ధార్థ, అజయ్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**



మంగపేట మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన మునిగెల వినయ్ అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్, ట్రస్ట్ సభ్యులు దశదిన కర్మలకు హాజరై తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం తల్లిదండ్రులను ఓదార్చి ఖర్మల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణసేవా ట్రస్ట్ చైర్మన బాడిశ నాగరమేష్ మాట్లాడుతూ.. వినయ్ చిన్న వయసులోనే చనిపోవడం చాలా భాదాకరమని, ట్రస్ట్‌లో చాలా చురుకుగా పని చేసే వ్యక్తిని కోల్పోవడం తీరనిలోటు అని,వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం రాజుపేటలోని ఎస్సీ కాలనీకి చెందిన కర్రీ పెద్దనాగ సమ్మయ్య సుజాత దంపతుల కుమార్తె పుష్పలంకరణ వేడుకలో పాల్గొని నవ్యశ్రీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆది, ఇందారపు రమేష్, మునిగెల మహేష్, కొమరం నితిన్, మంచర్ల వంశీ బట్ట సందీప్, గుండారపు రమేష్, మాటూరు సాయి, జంగం ఆదిత్య, కర్రి వెంకటేష్, గంగెర్ల వంశీ, గంగెర్ల సిద్దు, కర్రీ శ్రీను, వెంకటేష్, మైప శ్రీను, కట్ట తేజ, కర్రి చందు, కాపుల నవీన్, జోగారావు, జీవ వైవిద్య డైరెక్టర్ శ్యాంబాబు, జై భీం రామ్మోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరలో టీపీసీసీ కార్యదర్శి అశోక్



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గోవిందరావుపేట మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపెల్లిగూడెం గ్రామంలో సోమవారం జరుగుతున్న గంగమ్మ జాతర లో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ సందడి చేశారు. జాతరకు వచ్చిన ప్రతి ఒక్కరికి అభివాదం తెలుపుతూ జాతర శుభాకాంక్షలు తెలిపారు. తల్లిచల్లని దయవల్ల ప్రజలందరూ సుఖశాంతులతో, ధన ధాన్యాలతో, అష్టైశ్వర్యాలతో నిశ్చింతగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. చల్లని తల్లి దీవెనలు ఎల్లకాలం ప్రజలందరిపై ఉండాలని అన్నారు. మళ్లీ జాతరకు అందరము సంతోషంతో మళ్లీ కలవాలని, అంతవరకు సెలవని తల్లి వద్ద దీవెన తీసుకుని వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పాలడుగు వెంకటకృష్ణ, సూదిరెడ్డి జనార్దన్‌రెడ్డి, కట్ల జనార్దన్ రెడ్డి, బొల్లు రవికుమార్, కందుల అశోక్, బిజ్జ కృష్ణస్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## తండ్రి జీవితం తనకు ఆదర్శం

**సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ చైర్మన్, ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**



**ములుగు, మార్చి 13, ప్రభాతవార్త :** పేద రైతుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన తన తండ్రి ఎమ్డీ. సర్వర్ జీవితం తనకు ఆదర్శమని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తానని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ చైర్మన్, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ప్రజా సంఘాల నాయకుడు కామ్రేడ్ ఎండీ. సర్వర్ 73 వ జయంతిని పురస్కరించుకొని ఆయన స్వగ్రామం రామచంద్రాపురంలో ఆయన స్మారక స్థూపం వద్ద గ్రామస్థుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అణగారిన కులాల అభ్యున్నతికి పాటుపడిన తన తండ్రి జీవితాశయాన్ని కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సర్వర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**హాజరైన జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే**



**ములుగు, మార్చి 13, ప్రభాతవార్త :** ములుగు ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాధీ ముబారక్ చెక్కుల పంపిణీ సోమవారం తహసీల్దార్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో జరిగింది. చెక్కుల పంపిణీకి ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్‌లు హాజరై లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ వేదికపైన 81 మంది కళ్యాణ లక్ష్మీ లబ్దిదారులకు రూ. 81 లక్షల 9 వేలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కావొద్దని సిఎం కేసిఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పేదింటి ఆడపడుచులను ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ పథకంతో ఎంతో మంది పేదలకు ఆసరాగా నిలిచిందని, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ల పథకంలో లక్షల రూపాయలు లబ్దిదారులకు అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా అధికారులు చూడాలని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు ఆడ పిల్లలకు 18 ఏండ్లు దాటిన తరువాతనే వివాహం చేయాలని తెలిపారు. ఆడ పిల్లల పెళ్లిళ్లు భారంగా భావించరాదని, ఆడ పిల్లలకు చదువు నేర్పించి వారి కాళ్లపైన వారు నిలబడేలా చూడాలని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు తమ వంతు సాయం ఎప్పటికీ ఉంటుంది

**ములుగు రూరల్ ప్రభాతవార్త:** పేద రైతుల జీవితాలలో వెలుగులు నింపడం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన తన తండ్రి ఎండి.సర్వర్ జీవితం తనకు ఆదర్శమని ఆయన ఆశయం కోసం పని చేస్తానని సర్వర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ములుగు భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. సోమవారం ప్రజా సంఘాల నాయకుడు కామ్రేడ్ ఎండి.సర్వర్ 73వ జయంతిని పురస్కరించుకొని ఆయన స్వగ్రామం అయిన ములుగు మండలం రామచంద్రపురంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పూలమాలలతో నివాళుల్పించారు. అనంతరం గ్రామస్థులకు పండ్లు పంపిణీ చేశారు. గ్రామస్థులు సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి ఇంటర్మీడియేట్ పరీక్షలు

### ప్రిన్సిపాల్ సదానందం

### ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

### పరీక్ష రాయబోతున్న 349 మంది విద్యార్థులు

### నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదు






**నెల్లికుదురు, మార్చి 13, ప్రభాతవార్త**
తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనున్న ఇంటర్మీడియేట్ పరీక్షలు రేపటి నుండి ప్రారంభం కానున్నందున విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8 గంటలకే చేరుకోవాలని, నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 349 విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని, పరీక్ష కేంద్రానికి నిర్ణిత సమయం కంటే నిమిషం ఆలస్యమైన అనుమతించేది లేదని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం విద్యార్థులకు ముందస్తు సమాచారంగా సూచించారు. సోమవారం 'ప్రభాతవార్త' తో కళాశాల ప్రిన్సిపాల్ సదానందం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత సంవత్సరం కోవిడ్ ఉన్నందున కేవలం 70% పాఠ్యప్రణాళికను పూర్తితో పరీక్షలు జరిగావని, కానీ ఈ విద్యా సంవత్సరం కోవిడ్‌నుండి తెరుకున్నందున 100% పాఠ్యప్రణాళికను పూర్తిచేసి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేశామన్నారు. ఈ క్రమంలో కళాశాల అధ్యాపకులచే విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించి రేపటినుండి రాసబోవు పరీక్షల్లో మంచి గ్రేడింగ్ మార్కులు తీసుకొస్తారని ఆశిస్తున్నామన్నారు.అనంతరం

**పరీక్ష కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన :**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెల్లికుదురు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలతోపాటు, నర్సింహులపేట మండలంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలల ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు ( ఇంటర్,ఒకేషనల్) 349 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదుల్లో విద్యార్థులకు తగిన గాలి, వెలుతురు, మంచినీరు, పకడ్బంది సీటింగ్, వైద్యం అలాట్‌మెంట్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశాం. 20నుండి 24మంది విద్యార్థులకు ఒ గది, గదికో ఇన్విజిలేటర్ చొప్పున డిఐఈఓ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశాం.

**పారదర్శంగా పరీక్షల నిర్వహణ, మాస్‌కాపింగ్ తావివ్వం:**
ఏలాంటి వత్తిడిలేని,ప్రశాంత వాతావరణంలో పరీక్షలను పారదర్శంగా నిర్వహించేందుకు తాము ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుంది. విద్యార్థినీ, విద్యార్థులు, ఇన్విజిలేటర్లు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోవాలి. పరీక్షా కేంద్రాల్లో ఏలాంటి మాస్ కాపింగ్ జరుగకుండా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నా మన్నామ న్నారు. 'ప్రభాతవార్త'తో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతున్న ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల సెరికల్చర్ అధ్యాపకులు ప్రకాష్ బాబు, తెలుగు అధ్యాపకులు శ్రీనివాస్, భౌతిక శాస్త్రం అధ్యాపకులు సతీష్, రసాయన శాస్త్రం అధ్యాపకులు యాకన్న, వృక్షశాస్త్ర అధ్యాపకులు అనీల్ కుమార్, జంతుశాస్త్రం అధ్యాపకులు వెంకటేశ్వర్లు, సివిక్సు అధ్యాపకులు బాబు, ఎకనామిక్సు అధ్యాపకులు సమీనా, సెరికల్చర్ అధ్యాపకులు మహేందర్, మ్యాథ్స్ అధ్యాపకులు రామ్మూర్తి, రఘురాం, ఇంగ్ల అధ్యాపకులు అనిత, కామర్సు అధ్యాపకులు స్పందన, డైరీ అధ్యాపకులు సుభాష్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన త్రాగునీటి పైప్‌లైన్ పనులు

### వార్త కథనానికి స్పందన



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
గోవిందరావుపేట మండలంలోని పసర పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి 163 వెంట సోమవారం యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించారు. ఆదివారం వార్త పత్రికలో త్రాగునీటి కటకట వార్తకు వెంటనే స్పందించిన పంచాయతీ అధికారులు జాతీయ రహదారి గుత్తేదారు పైపులైన్ పనులను శరవేగంగా నిర్వహిస్తున్నారు. ఈ పనులను స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ రాము దగ్గరుండి పనుల నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు. 163వ జాతీయ రహదారులు ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు ఆ ప్రాంత ప్రజలు మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారు. చివరకు యంత్రాంగం స్పందించి త్రాగునీటి పైపులైన్ వేస్తుండడంతో మరో ఒకటి రెండు రోజుల్లో త్రాగునీరు అందుతుందన్న సంతోషాన్ని గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## వెంకటాపూర్‌లో లే అవుట్ పై

### సమీక్షా నిర్వహించిన అడిషనల్ కలెక్టర్

### నిబంధనల మేరకే అనుమతులు : ఇలా త్రిపాఠి



**వెంకటాపూర్, మార్చి 13, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో లే అవుట్ పైన సోమవారం అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్షా సమావేశం నిర్వహించారు. లే అవుట్ పర్మిషన్ ఏ విధంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి, ఏ ఏ పత్రాలు, ఇంజనీరింగ్ స్పెసిఫికేషన్స్ పాటించాలని, డెవలప్‌మెంట్ ల్యాండ్ ఎంత వాడాలి, ప్లాట్స్‌లో రోడ్లు, డ్రైనేజీ వంటి సదుపాయాలు కల్పించడం గురించి వరించారు. సమావేశానికి విచ్చేసిన స్పార్క్ డెవలపర్స్ వెంచర్ ను ఆమె డిపిఓతో కలిసి పరిశీలించారు. లోపాలు సరిచూసుకొని నిబంధనల మేరకే డిటిసిపి అనుమతి పొందాలని ఆమె సూచించారు. అలాగే లే అవుట్ ప్రదేశంలో ఒక సైన్ బోర్డు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ మమత, రియల్ ఎస్టేట్ ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో గోల్డ్‌మెడల్ సాధించిన అంజనరావు

**ఖానాపురం, మార్చి 13, ప్రభాతవార్త**
జిల్లా స్థాయి బాలికల కరాటే పోటీలను నల్లబెల్లిలో షొటోఖాన్ జపాన్ కరాటే దూ ఇండియా హోన్‌బూ నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనబర్చి మండల కేంద్రానికి చెందిన అంజనరావు బంగారు పథకాన్ని సాదించి. దీంతో పాటు ఖానాపురం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన రక్షిత సిల్వర్, ఎన్ రక్షితకు బంగారు పథకం సాధించినట్లు సెన్సాయి పతంగి నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు చిన్నారిని అభినందించి ఇలాంటి విజయాలను మరోన్నో అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. మహిళలు చిన్న వయస్సు నుంచే కరాటేలో రాణించడానికి శిక్షణ ఇస్తున్న సెన్సాయి నవీన్‌ను పలువురు అభినందించారు.



## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



**భూపాలపల్లి, మార్చి13, ప్రభాతవార్త**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 46 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిపిఓ ఆశాలత, సీపీఓ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కారించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య



**ములుగు జిల్లా ప్రభాతవార్త:**
ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇలా త్రిపాఠీ, అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ నేరుగా స్వీకరించారు. సంబంధిత శాఖలకు సిఫారసు చేశారు. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 30 రాగా అందులో 11 రెవెన్యూ శాఖకు సంబంధించినవి, మిగతావి 19 ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చాయి. కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మండల ప్రత్యేక అధికారులు ప్రతి మండల కేంద్రంలో ఒకరోజు రాత్రి బస చేసి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నివేదికలు రూపొందించాలన్నారు. ప్రతిరోజు ఇంటింటికి మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవి ప్రారంభమైనందున 3 నెలలు చిన్న పిల్లల ఎదుగుదల కోసం, పౌష్టికాహారం లోపంతో ఉన్న విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి అంగన్వాడీ సెంటర్‌లో పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారులను కలెక్టర్ సూచించారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ప్రెస్క్రిప్షన్ కళ్ళ అద్దాలు పంపిణీ ఎలా జరుగుతున్నది, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల హాజరు శాతం పరిశీలించాలని, హాస్టల్లోనూ విద్యార్థులకు అందిస్తున్న వసతులను పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కే.రమాదేవి, డీఆర్డీఓ నాగపద్మజ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, సిపిఓ ప్రకాష్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మాణిక్యరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, డిపిఓ వెంకయ్య, డిసిఓ సర్దార్ సింగ్, డీవైహెచ్ఓ విజయభాస్కర్, డిడబ్ల్యూ ప్రేమలత, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, జిల్లా ప్రేమలత, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి ఎంపి ఐ.శ్రీనివాస్, డివైఎస్ఓ వెంకటరమణ చారి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వైద్యం ముసుగులో క్షుద్రపూజలు

### మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు నకిలి డాక్టర్లు అరెస్ట్
### నిందితు నుండి మందులు, పూజా సామాగ్రి స్వాధీనం
### వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి మహ్మద్ అబ్దుల్.బారి

**వరంగల్ క్రైం ప్రభాతవార్త మార్చి 13:**

వైద్యం పేరుతో చేతబడుటు క్షుద్రపూజలకు పాల్పడుతున్న ఇద్దరు నకిలి డాక్టర్లను వరంగల్ టాస్క్ ఫోర్స్ హన్మకొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసినట్లు వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి మహ్మద్ అబ్దుల్ బారి తెలిపారు. సోమవారం హన్మకొండలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిసిపి మాట్లాడుతూ హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని నయీంనగర్‌కు చెందిన సయ్యద్ ఖధీర్ అమ్మద్, సయ్యద్ షబ్బీర్ అమ్మద్‌లు గత కొన్ని సంవత్సరాలుగా వైద్య వృత్తిలో బాగంగా మంత్రాల నెపంతో చేతబడులను క్షుద్రపూజలతో తగ్గిస్తానని అమాయక ప్రజలను మానసికంగా వేధిస్తూ మోసాలకు పాల్పడుతన్నారని అన్నారు. పోలీసులకు అంధిన పమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితెందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృంధాలుగా ఏర్పడి జిల్లా వైద్యశాఖ అధికారులతో కలిసి నింధితుల హాస్పత్రి ఫారహీనపై దాడులు నిర్వహించారు. నింధుతులతో పాటు నకిలి ధస్తావేజులు, మందులు, పూజలకు వాడే ఆయుర్వేదం మెడిసిన్ చెట్ల మందులు, ఒక సెల్ ఫోన్, మూడు లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. సంతానం లేనివారికి సంతానం అయ్యేలా, ఆరోగ్యం, ఉధ్యోగం, ఇతర సమ్యలను పరిష్కరిస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులతో పాటు తెలంగాణ ప్రాంతంలోని సుమారు అన్ని జిల్లాల నుండి వచ్చే ప్రజలను మోసం చేస్తున్నట్లుగా తెలిపారు.

**ప్రత్యేక రోజుల్లో పూజలు:**

పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు బయట పడ్డాయని వీరు ఎక్కువగా అమావాస్య ఫౌర్ణమి రోజుల్లో ప్రత్యేక పూజలు నిరవ్వహిస్తారని అన్నారు. అవసర నిమిత్తం వచ్చే ప్రజల వద్దనుండి లేనిపోనివి చెప్పి భయభ్రాంతులకు గురి చేసి అర్ధికంగా పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. వీరిరువురు గతంలో కరీంనగర్‌లోని ఓ డాక్టర్ వద్ద సహాయకునిగా కొంతకాలం పని చేసి వైధ్య విధానంలో కొన్ని మెలుకువలు నేర్చుకుని వారి తండ్రి వద్ద తావీధులు ఎలా కట్టాలో పూజలు ఎలా చేయాలో నేర్చుకుని నగరంలోని నయీంనగర్ కెయుసి క్రాస్ రోడ్ వద్ద గత 35సంవత్సరాలుగా తన స్వంత భవనంలో ఫారహీన క్లినిక్ పేరుతో నడిపిస్తున్నాడు, ఆ క్లినిక్‌కు ప్రభత్వం పరంగా ఎలాంటి అనుమతులు ల్యాబ్ పత్రాలు లేవని వచ్చిన రోగులకు అకారనంగా చేతబడికి గురి అయ్యారని బెదిరంపులకు పాల్పడి వారిని మానసింకంగా లోబర్చుకుని మోసాలు చేస్తున్నారని అన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితెందర్ రెడ్డి, కాజీపేట ఎసిపి పి.శ్రీనివాస్, హన్మకొండ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసన జి, ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సైలు నిస్సార్ పాషా, లవణ్ కుమార్, ఎఎసొలు సల్మాన్ పాషా, హెడ్‌కానిస్టేబుల్ స్వర్ణలత తదితర సిబ్బంది పాల్గొన్నారు.









## వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పి.ప్రావీణ్య

**ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:**

వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పి.ప్రావీణ్యను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారిచేసింది. ప్రస్తుతం ప్రావీణ్య గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కాగా వరంగల్ జిల్లా కలెక్టర్ బి.గోపిను జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌కు బదిలీ చేస్తూ రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## 'వాగ్దేవి'రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### పూర్వ విద్యార్దులకు ఇదే మా ఆహ్వానం
### కళాశాల డైరెక్టర్ డాక్టర్ వాణిదేవి



**మాముసూర్,మార్చి13,ప్రభాతవార్త**

ఈ నెల 17,18వ తేదీలలో బొల్లికుంట సమీపంలో గల వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల 25 సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వాణిదేవి తెలిపారు.సోమవారం కళాశాలలో అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల పూర్వ విదా ్యర్దులకు ఇదే మా ఆహ్వానమని భావించి ప్రతి ఒక్క విద్యార్ది తప్పకుండా హాజరై రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాష్,వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్‌రావు, డీన్ ఆఫ్ అడ్మిస్ట్రేషన్ డాక్టర్ శశిధర్,కన్వీనర్ డాక్టర్ శ్రీనివాస్, కో-కన్వీనర్లు సలీమ్, సంతోష్, కో-ఆర్డినేటర్స్ డాక్టర్ శ్రవణ్,డాక్టర్ మురళి, విజయ్, వేణు, గోపాల్, రియాజ్, సతీష్, శ్వేత, జరీనాబేగం, అజయ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కెసిఆర్ తర్వాత నేనే సీనియర్

### రాష్ట్ర మంత్రి వర్యులు ఎర్రమెల్లి దయాకర్ రావు

**వరంగల్ ప్రబాతవార్త మార్చి 13:**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తర్వాత నేనే సీనియర్ నాయకున్ని అని రాష్ట్ర పంచాయితి రాజ్ శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరంగల్ లోని పర్వతగిరి మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేసిన పూర్వ విధ్యార్థుల సమ్మేళనం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ రాష్ట్ర రాకీయాల్లో వరుస విజయాలతో ఓటమి ఎరుగని కెసిఆర్ తర్వాత నేనే సీనియర్‌ని అని గత మూడు దశాబ్దాలుగా వరుస విజయాలతో శాశన సభ్యునిగా ఎన్నిక అవుతున్నానని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఎంచుకున్న రంగాలలో రాణించాలంటే కృషి పట్టుదల సంకల్పం ఉండాలని అప్పుడే జీవితంలో విజయాలను చేరుతారని అన్నారు. తాను డాక్టర్‌ను కావాలని అనుకునే వాడినని కానీ పరిస్థితుల ప్రభావంతో రాజకీయాల్లోకి వచ్చానని దానకి కారణం నిరంతర కృషి పట్టుదల అని అన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం

### జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు

**ఐనవోలు,మార్చి13,ప్రభాతవార్త**

వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించినప్పుడే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్‌పై సర్పంచ్‌లకు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, మహిళ సంఘాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మూడు రోజుల శిక్షణ శిబిరంలో భాగంగా పరిసరాల పరిశు భ్రత,మరుగు దొడ్ల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పల్లెప్రగతితో పల్లెలు శస్యశ్యామలంగా మారుతున్నాయని గుర్తు చేశారు.ఇల్లు స్వచ్ఛంగా ఉంటేనే గ్రామం స్వచ్ఛమైన దిశగా వెళ్తుందన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో రఘుపతిరెడ్డి, ఏపివో నక్క కుమారస్వామి, ఏపీఎం రాజ్‌కుమార్, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




## నడికూడలో చత్రపతి శివాజి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### నాగుర్ల వెంకన్నకు నాకు విభేదాలు లేవు....
### సభాముఖంగా స్పష్టం చేసిన ఎమ్మెల్యే చల్లా

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండల కేంద్రంలో నూతన చత్రపతి శివాజీ విగ్రహా ఆవిష ్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరయి విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం నడికూడలో ఆరెకుల సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పాటుపడిన చత్రపతి శివాజీ ఆశయ సాదనకు కృషి చేస్తానని అన్నారు.మిగతా గ్రామాల్లో కూడా విగ్రహ ఏర్పాట్లకు నా సహకారం ఉంటుందన్నారు.శివాజి ఎన్నో యుద్దాలు చేసినా హింసను ప్రోత్సహించలేదన్నారు.అదేవిదంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని సాదించడంలో శివాజి స్పూర్తిగా తీసుకున్నారన్నారు.రైతుల శిస్తులు మాఫీకి శివాజీ మహారాజ్ ఎంతో కృషి చేశారన్నారు.అదే స్పూర్తితో సీఎం కేసీఆర్ నేడు రైతులకు శిస్తులు లేకుండా చేయడమే కాకుండా పంట పెట్టుబడి అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు.

అనేక మంది ఆరెకులస్థులను ప్రజాప్రతినిదులుగా చేశానని పరకాల నియోజక వర్గంలో ఉన్న ముఖ్య నాయకుల్లో ఎక్కువగా ఆరె కులస్తులు ఉన్నారన్నారు.అదే విదంగా నాగుర్ల వె ంకన్నకు నాకు ఎలాంటి విబేదాలు లేవని ఆరె కులస్థులకు తెలియజేస్తున్నట్టు సభాముఖంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.నియోజక వర్గంలో తిరిగినా నీను ఎక్కగా మాట్లాడలేదని మీలో మీరు మాట్లాడుకొని మమ్మల్ని విడదీయడానికి చూస్తున్నారన్నారు.మీలో నుండే నాకు ఫోన్ చేస్తారని మీకే ఐక్యత లేదని ఎమ్మెల్యే మాట్లాడారు.మేమిద్దరం ఐఖ్యత సమష్టిగా ఉన్నామని మీమిద్దరం కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఓబిసి గురించి మాట్లాడుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాగుర్ల వెంకన్న మాట్లాడుతూ నడికూడలో అందరి సమక్షంలో ఎమ్మెల్యే చేతుల మీదుల ఆవిష్కరణ చేసుకోవడం శభపరిణామం అన్నారు.విగ్రహా ఏర్పాటుకు కృషి చేసిన నడికూడ ఆరె కులస్తులకు అబినందనలు తెలియజేశారు.విగ్రహా దాతకు,స్థల దాత,నిర్మాణ దాతలకు అభినందనలు తెలిపారు.గతంలో శివాజీ చేసిన పరిపాలనా సంస్కరణలను మననం చేసుకొని వారి స్ఫూర్తిగా గ్రామాల్లో విగ్రహా ఆవిష్కరణ చేయడం జరుగుతుందన్నారు.శివాజీ ఒక్క కులానికి కాదు అన్ని కులాలను గౌరవించిన వ్యక్తి అని తెలిపారు.అదే స్పూర్తితో మనందరం ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ,మండల ప్రజాప్రతినిదులు,ఆరె కుల సంఘ పెద్దలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్‌పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## -అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్



జనగామ టౌన్, మార్చి13 ప్రభాతవార్త : రేపటి (15-బుధవారం) నుంచి జరగబోయే ఇంటర్మీడియటన పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్ తెలిపారు. సోమవారం జనగామ పట్టణంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏబీవీ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించబోయే కేంద్రాలను ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి బి.శ్రీనివాస్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 15నుంచి జిల్లాలో ఇంటర్‌పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 18సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయా సెంటర్లలో విద్యార్థులకు కావాల్సిన వసతులు తాగునీరు, టేబుల్స్, విద్యుత్, టాయిలెట్స్ తదితర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు. ప్రతీ సెంటర్‌లో సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసి టోల్‌ఫ్రీ నంబర్లను ఇప్పటికే తెలియపర్చడం జరిగిందని అన్నారు. విద్యార్థులు మనోధైర్యంగా పరీక్షలు రాసేందుకు వారికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు టెలీమానస్ అనే టోల్‌ఫ్రీ నంబర్ 14416ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నంబర్‌కు కాల్‌చేఇ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు ఈ టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చునని అన్నారు. ఇంకా హాల్‌టికెట్ అందని విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా డౌనలోడ్ చేసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకోసం ప్రత్యేక సిబ్బందిని సిట్టింగ్, ఫ్లయింగ్, స్క్వాడ్స్ నియమించామని, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ తెలిపారు.

# లయన్స్ సేవాసామ్రాజ్యంలో పురోగమిస్తున్న నాయకుడు జిల్లా గవర్నర్ కన్న



ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ/హన్మకొండ : మూడున్నర దశాబ్ధాల కాలంగా లయన్స్ సేవా సామ్రాజ్యంలో ప్రాథమిక స్థాయినుంచి అంచెలంచెలుగా ఎదిగిన కొద్ది ఒదుగుతు పురోగమనిస్తున్న నాయకుడు 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అని ఆ జిల్లాకు చెందిన పూర్వ జిల్లా గవర్నర్‌లు అన్నారు. ఆదివారం రాత్రి హన్మకొండ పీఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన లయన్స్ గవర్నర్ అభినందన సభలో పలువురు నాయకులు పూర్వ జిల్లా గవర్నర్‌లు పాల్గొని ప్రసంగించారు. జిల్లా గవర్నర్ కన్న పరశురాములు లయనిజం ప్రస్థానంతో గురించి విశ్లేషిస్తు పూర్వ జిల్లా గవర్నర్ లయన్ పొట్లపల్లి శ్రీనివాసరావు సభకు పరిచయం చేశారు. గవర్నర్ పనితీరు ప్రతిభా పాటవాలను అభినందిస్తూ పూర్వ జిల్లా గవర్నర్‌లు డా.కుందూరు రాజేందర్‌రెడ్డి, పోకల చందర్, కవిగాయకుడు ఎం.ఉపేందర్, ఇతర క్యాబినేట్ సభ్యులు అభినందన అక్షర జల్లులు కురిపించారు. కార్యక్రమ నిర్వహణ బాధ్యతలతో పాటు చక్కని ఆతిథ్యం ఇచ్చిన హన్మకొండ కాకతీయ క్లబ్‌తోపాటు నగరంలోని క్లబ్‌లతోపాటు జిల్లాలోని అనేక క్లబ్‌ల సారథులు పాల్గొని కన్నా దంపతులను శాలువాలు, మెమోంటోలతో సన్మానించి అభినందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్‌లు డా.డి.లవకుమార్‌రెడ్డి, పి.సంపత్‌రెడ్డి, కె.సుధాకర్‌రెడినడ, కొత్తపల్లి జాన్‌బన్నీ, టి.లక్ష్మి నరసింహారావు, ముచ్చారాజిరెడ్డి, ప్రొ.వి.గోపాల్‌రెడినడ, జిల్లా మైక్రో క్యాబినెట్ సభ్యులు రీజియన్ ఛైర్మన్‌లు, జోన్‌ఛైర్మన్‌లు, జిల్లా ఛైర్మన్‌లు, వివిధ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



– డీఐఈవో బైరి శ్రీనివాస్

జనగామ టౌన్, మార్చి13 ప్రభాతవార్త : విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి బైరి శ్రీనివాస్ అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా డీఐఈవో శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు మరింత శ్రమించి జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్రతీసంవత్సరం దుస్తులను బహుకరిస్తున్న గజ్జి మధు ఉదారతను డీఐఈవో, కళాశాల ప్రిన్సిపాల్ పాకనాటి మంజుల కొనియాడారు. కళాశాల డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పరీక్షలలో మంచి మార్కులు సాధించి కళాశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈసందర్భంగా ప్రతీ సంవత్సరం విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందచేస్తున్న మలబార్ గోల్ అండ్ డైమండ్ ప్రతినిధులు జనాయుద్దీన్, వంశీ, గణేష్‌లను కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు మధు, గట్టు వెంకటేశ్వర్లు కళాశాల ప్రిన్సిపాల్ మంజుల చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు బహుకరించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ పరీక్షల కమిటీ సభ్యులు ఆంజనేయరాజు, రోమతి లలిత, ఈసీడీసీ సభ్యులు సిహెచ్.శ్రీధర్, అధ్యాపకులు రఫూర్, జవాని, ఎ.సంతోషి, ఎన్.సునిత, ఎన్.క్రిష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇన్‌చార్జి ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌స్వామి



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి13 ప్రభాతవార్త : స్టేషన్‌ఘన్‌పూర్ ఎంపీడీవో కార్యాలయంలో గతంలో ఎంపీడీవోగా పనిచేసిన దేశగాని కుమారస్వామి ఏసీపీ ట్రాక్ కావడంతో కుర్చీ ఖాళీ కావడం జరిగింది. దీంతో కార్యాలయంలో పనులు నిలిచిపోవడంతో చిల్పూర్ మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దాసరి కృష్ణను స్టేషన్ ఘన్‌పూర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో ఇటీవల కృష్ణ అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లారు. ఈసందర్భంగా కార్యాలయంలో పనులకు ఆటంకం కలుగకుండా జఫర్‌గడ్ మండల ఎంపీడీవో విధులు నిర్వహిస్తున్న శ్రీధర్‌స్వామికి స్టేషన ఘన్‌పూర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా పై అధి కారులు బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఎంపీవో సుధీర్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు తిరునగరి శ్రీకాంత్, శ్రీధంస్వామిని మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌స్వామి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచా యతీ కార్యదర్శులు తన విధులకు, మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

జనగామ వార్త



## ఎల్లమ్మ గుడి, జీపీ భవనాలకు మంత్రి శంకుస్థాపన



కొడకండ్ల, మార్చి13 ప్రభాతవార్త : మండలంలోని చెరువు ముందుతండాలో ఎల్లమ్మ గుడి నిర్మాణానికి, నూతన గ్రామ పంచాయతీ భవనంకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో మరిన్ని సీసీరోడ్లు, మురుగునీటి కాలువలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావుకు తండావాసులు సాంప్రదాయబద్దంగా ఘనంగా స్వాగతం పలికారు. డప్పువాయిద్యాలు, నృత్యాలు, కోలాటాలతో మంత్రిని తండాకు ఆహ్వానించఆరు. ఈసందర్భంగా మంత్రికూడా వారితోకలిసి కోలాటం ఆడి నృత్యంచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తండా ప్రజలకు శుభాకంక్షలు తెలుపుతూ తండాలో కోటిరూపాయల విలువైన పనులు జరుగుతున్నాయని, ఇంకా మరో కోటిరూపాయల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ దేవత తండా ప్రజలందరికి చల్లగా చూడాలని, ప్రజలు భారతీయరాష్ట్ర సమితి నేతృత్వంలోని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నడుస్తున్న పాలనలో సుఖసంతోషాలతో శాంతి సౌఖ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజప్రతినిధులు, ప్రజలు, తండావాసులు పాల్గొన్నారు.

## ఉప్పుగల్‌లో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

### -పాల్గొన్న ఎమ్మెల్సీ కడియం, ఎమ్మెల్యేరాజయ్య



జఫర్‌గడ్, మార్చి13 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా ఎల్లమ్మ తల్లికి సమర్పించిన ఎలమ్మ బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య వేర్వేరుగా పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా వారు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత మూడు నాలుగు రోజుల నుంచి ఉప్పుగల్లు గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయని, అందులో భాగంగానే ఈరోజు ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారనారు. ఉప్పుగల్లు గ్రామంతోపాటు జఫర్‌గడ్‌మండలం, వెరసి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగానయలతో ఉండాలని, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అమలు చేయబడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశమంతట అమలుజరగాలంటే దేశానికి కేసీఆర్ ప్రధాని కావాలని మొక్కుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీనాయకులు,పాల్గొన్నారు.

## బోనాల పండుగలో అపశృతి.. లేచిన తేనెటీగలు

### ఎమ్మెల్యేకు తప్పిన ప్రమాదం



జఫర్‌గడ్, మార్చి13 ప్రభాతవార్త : జఫర్‌గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మతల్లి పండుగ ఉత్సవాలలో ఒక్కసారిగా తేనెటీగలు లేవడంతో ఎమ్మెల్యే రాజయ్యకు వాటినుంచి సురక్షితంగా తప్పించుకుని బయటపడ్డాడు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బోనాల పండుగ సందర్భంగా ఉత్సవాలకు ఎమ్మెల్యే రాజయ్య హాజరై బోనాలు ఎత్తుకుని గుడివద్దకు చేరుకున్నారు. అనంతరం ఆక్కడ దివిటీలను వెలిగించడంతో ఆ ప్రాంతంలో ఉన్న తేనెటీగలు దివిటీల దాటికి ఒక్కసారిగా లేచి అక్కడున్న ప్రజలపై దాడికి దిగడంతో స్థానికులు ఎమ్మెల్యే రాజయ్యను అప్రమత్తం చేసి వెంటనే తన వాహనంలో అక్కడినుంచి పంపించివేశారు. కాగా, తేనెటిగల దాడిలో కొందరు భక్తులు స్వల్పంగా గాయపడ్డారు.

# డీటీడీవో ఏర్పాటు, ఇంటర్ విద్యార్థుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి



జనగామ, మార్చి13 ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ విద్యార్థులను మానసిక క్షోభకు గురిచేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, అలాగే డిస్ట్రిక్ట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ ఏర్పాటు చేసి ఎస్టీహాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యకు ఎన్ఎస్‌యుఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ఉన్న విషయం అందరికి తెలిసిందేనని ఐతే ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఫీజులు కడితేనే హాల్‌టికెట్ ఇస్తామని వేధిస్తున్నారని, అలా కాకుండా పరీక్షల సమయంలో ఇబ్బందులకు గురిచేయడం వలన విద్యార్థులు మానసికంగా చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కళాశాల యాజమాన్యం వారికి తగిన సూచనలు ఇచ్చి పిల్లలకు ఎటువంటి ఇబ్బందిరాకుండా చూసుకోవాలని వారిని ప్రశాంతంగా పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే ప్రాణాలు తీసుకునే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి స్పందించిన కలెక్టర్, డీఐఈవో లు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించడమే కాకుండా ఎవరికైనా విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే ఆయా కళాశాలలపై తగినచర్యలు తీసుకోవాలని డీఐఈవోకు ఆదేశాలు ఇచ్చారన్నారు. అలాగే జిల్లా ఏర్పడి ఏళ్లగడుస్తున్నా ఇప్పటికీ డిస్ట్రిక్ట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ కార్యాలయం లేకపోవడంతో ఎస్టీ హాస్టల్ పనివిధానం సరిగా లేక, పిల్లలకు సౌకర్యాలు లేక ఏవీ సరిగా అందడంలేదనానరు. పైవిషయాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్న ఎస్టీ హాస్టల్ వర్కర్స్ మీద తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గాయత్రి, శివ,ప్రేమ్, కిషన్, రవితేజ పాల్గొన్నారు.

# దివ్యాంగురాలి కుటుంబాన్ని ఆదరోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి13 ప్రభాతవార్త : దివ్యాంగురాలు గుర్రం రజని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, ఎన్‌పీఆర్‌డి జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్, శివునిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పాలకుర్తి విశ్వనాథం కోరారు. సోమవారం శివునిపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రజని కుటుంబానికి 50 కేజీల బియ్యానికి ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అనారోగ్య కారణాలతో దివ్యాంగురాలైన గుర్రం రజని ఇటీవల మరణించడంతో నిరుపేదలైన ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి ఆర్థికసాయం మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ వికలాంగులకు వికలాంగుల బీమా పథకం ప్రవేశపెట్టాలని తెలిపారు.



ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బీమా వారికుటుంబాలకు భరోసా నిస్తుందన్నారు. కార్యక్రమంలో పిట్టల కుమార్, గడపకు యాదగిరి, కామల్ల శ్రీనివాస్, శరత్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రఘునాథపల్లి, మార్చి13 ప్రభాతవార్త : మండల ప్రజలు, యువకులు ముఖ్యంగా లోన్ ఆప్స్‌పట్ల ఆన్‌లైన్‌మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సీఐ సంతోష్ విజ్ఞప్తిచేశారు. సోమవారం మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద సాయంత్రం ఆయన ప్రజలకు సైబర్‌నేరాల పట్ల అవగాహన కల్పించారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, అపరచిత వ్యక్తులపట్ల జ్రలు అప్రమత్తంగా ఉండాలని, ఎండాకాలం దొంగలపట్ల, అపరిచిత వ్యక్తులపట్ల, అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని వెంటనే 100కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నిర్మూలించాలని ఆయన తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య, నవీన్,రాజ్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ జిల్లానాయకుడు మేకల నరేందర్, కావటి భాసకర్, జీడికంటి రాజ్‌కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలన విభాగంలో సీనియర్ ఆచార్యులకు సన్మానం



ఎడ్యుకేషన్ కేయూ, మార్చి13 ప్రభాతవార్త : కేయూలోని ప్రభుత్వ పాలన విభాగం, మానవ వనరుల నిర్వహణ విభాగానికిచెందిన అధ్యాపకులు సీనియర్ ఆచార్యులుగా పదోన్నతి పొందిన ఆచార్య టి. యాదగిరిరావును ఆచార్యపెద్దమళ్ల శ్రీనివాసరావును ప్రభుత్వ పాలనా విభాగం పరిశోధకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు మల్లయ్య, రమేష్, రవీందర్, ప్రియారాణి, వనిత, సోమరాజు, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుని మృతిపట్ల నివాళులు



కొడకండ్ల, మార్చి13 ప్రభాతవార్త : మండలంలోని రంగాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డుసభ్యుడు సోమారపు వెంకటయ్య అనారోగ్యంతో మరణించడంతో ఆయన భౌతికకాయాన్ని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్‌తోపాటు స్థానిక కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నూనెమంతల సోమనర్సయ్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్, సోమారపు ఐలయ్య, ధర్మారపు భిక్షపతి, జాటోతు రాహుల్, దూదిమెట్ల యాకేష్, ఐతరాజు, మేటిసోమరాములు, వీరదాసు శ్రీను, మహేందర్, యాదగిరి, ఎల్లయ్య, దేవా, యాదగిరి, శ్రీను పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన గూడూరు పాఠశాల విద్యార్థులు



పాలకుర్తి, మార్చి13 ప్రభాతవార్త : నేషనల్ మీన్స్ కం మెరిట్‌స్కాలర్‌షిప్‌కు మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మధుకర్, శ్రీజ, నితిన్‌చారి, గణేష్ ఈసంవత్సరం 2023స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారని వీరికి ప్రతి సంవత్సరం రూ. 12వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఉపకార వేతనం అందుతుందని ఆయన చెప్పారు. డిసెంబర్ నెలలో నిర్వహించే ఈ పరీక్షలో పాఠశాల విద్యార్థులు ఎంపికకావడంపట్ల ఉపాధ్యాయ బృందం డి.నరసింహస్వామి, నిర్మల, ఫాతిమా, రమేష్‌బాబు, దయాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు, మధుకర్, రవీందర్, సరళారాణి, మాధవి, యాకయ్య, అనిత, రవీంద్రప్రసాద్, అనిల్‌కుమార్ తల్లిదండ్రులు అభినందించారు.

# పంచాయతీ కార్మికునిది ప్రభుత్వ హత్యే



రఘునాథపల్లి, మార్చి13 ప్రభాతవార్త : కామారెడ్డిజిల్లాలోని బీబీపేట గ్రామసఫాయి కార్మికుడు కొంగరి బాబు గ్రామపంచాయతీ కార్యాలయంలోనే ఉరివేసుకుని చనిపోవడం చాలా బాధకరమని, సఫాయి కార్మికుడు బాబుది తెలంగాణ ప్రభుత్వ హత్యేనే అని వెల్ది గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో మృతుడు బాబు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మల్లేశ్ మాట్లాడుతూ నాలుగు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వేతనాలు ఇవ్వడం లేదని, వేతనాలు లేక కుటుంబం గడవక బీబీపేట సఫరాయి కార్మికుడు కొంగరి బాబు గ్రామపంచాయతీ భవనానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. పారిశుధ్య కారినమకుడు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకునే స్థితికి ప్రభుత్వం నెట్టిందని అన్నారు. ఇప్పటికైనా జీపీ కార్మికులను ప్రభుత్వం ఉద్యోగులుగా క్రమబద్దీకరణ చేయాలని డిమాండ్‌చేశారు. కార్మికుని మృతికి సీఎం కేసీఆర్, మంత్రులు దయాకర్‌రావు, హరీష్‌రావు బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది, కారోబార్ కొయ్యడ భిక్షపతి, అయోధ్య, వంశీ, లలిత, ఎల్లయ్య, అరెల్లి భిక్షపతి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే విజయానికి మూలం



జఫర్‌గడ్, మార్చి13 ప్రభాతవార్త : విద్యార్థుల విజయానికి ఆత్మవిశ్వాసమే మూలమని, ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థులు ఏదశలోనూ కోల్పోవద్దని అవోపా మండలశాఖ అధ్యక్షులు సురేష్ తెలిపారు. మండలంలోని మా ఇల్లు అనాథాశ్రమంలోని ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు సోమవారం బెలిదె దశరథ్ జ్ఞాపకార్థం అతని కుమారుడు, కుమార్తె వినయ్,వైష్ణవి పరీక్షల మెటీరియల్‌ను అందచేశారు. ఈసందర్భంగా అవోపా అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, క్రమశిక్షణే ఆయుధంగా మలచుకుని జీవితంలో ఎదగాలని కోరారు. గత పదిహేను సంవత్సరాలుగా మండల అవోపా శాఖ పలు కార్యక్రమాలను నిర్వహిస్తు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బెలిదె పూర్ణచందర్, దొడ్డరాజ్‌కుమార్, బోనగిరి శ్రావణ్‌కుమార్, అంచూరి కమల, దాంసెట్టిశ్రావ్య, బెలిదె వినయ్, శ్రావ్య, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, మార్చి13, (ప్రభాతవార్త)

భూపాలపల్లి పట్టణంలో సోమవారం నూతనంగా 2 కోట్ల 6 లక్షలతో నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ ప్రజల సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా మార్కెట్ సముదాయంను ప్రారంభించటం జరిగిందని అన్నారు. అదే విధంగా కోటి 40 లక్షల వ్యయంతో నిర్మించిన పట్టణ నిరాశ్రయుల కేంద్రంను ప్రారంభించటం జరిగిందని వెల్లడించారు. మార్కెట్ యార్డును ప్రారంభించటం వలన పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. అంతే కాకుండా భూపాలపల్లికి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంకు 130 కోట్లు విడుదల అయ్యాయని, రూ. 70 కోట్లతో కుందురుపల్లి నుండి మంజూర్‌నగర్ వరకు రహదారి వెడల్పు, సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టామని, రూ. 50 కోట్లతో భూపాలపల్లి నుండి కాసింపల్లి వరకు రోడ్డు విస్తరణ, మంజూర్‌నగర్ నుండి మహబూబ్‌పల్లి వరకు రెండు లైన్ల రహదారితో పాటు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## తాడిచెట్టు నుండి పడి గీత కార్మికునికి గాయాలు

చిట్యాల, మార్చి 13, (ప్రభాతవార్త)



ప్రమాదవశాత్తు తాడిచెట్టు నుండి కిందపడగా గీతకార్మికులు గుర్రం గట్టయ్యకు తీవ్ర గాయాలైన సంఘటన మండలకేంద్రంలో ఉదయం జరిగింది. మండలకేంద్రానికి చెందిన గుర్రం గట్టయ్య తన వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడినట్లు చెప్పారు. తీవ్ర గాయాలైన గట్టయ్యను ఎంజిఎంకు తరలించినట్లు చెప్పారు. వైద్యుల సూచన మేరకు గట్టయ్యను అక్కడి నుండి హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారులు స్పందించి తీవ్రంగా గాయపడ్డ గట్టయ్య ఆదుకోవాలని గీతా కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

భూపాలపల్లిరూరల్, మార్చి13, (ప్రభాతవార్త)

గత మూడు మాసాలుగా గ్రామ పంచాయతీ వర్కర్స్‌కు పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్ డిమాండ్ చేశారు. సీఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు వర్కర్స్ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత మూడు మాసాలుగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న వర్కర్స్‌కు వేతనాలు చెల్లించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ వర్కర్స్‌కు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు 16500 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా 2 లక్షలు అమలు చేయాలని, గ్రామ పంచాయతీ వర్కర్స్‌కు డబుల్ బెడ్ రూంలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు కర్క రాజమౌళి, జన్నె రాధ, జెరిపోతుల అమృత, దూడపాక లక్ష్మి, కొడపాక సుగుణ, మల్యాల వనక్క, తిక్క రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

చిట్యాల, మార్చి 13, (ప్రభాతవార్త)



మండలంలోని జూకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్ తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, నాయకులు పిట్ల సురేష్ బాబు, స్వామిదాస్, గుండా రవీందర్, ఎంపిటీసీ జంపుల తిరుపతి, మృతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

భూపాలపల్లి, మార్చి13, (ప్రభాతవార్త)

భారత జాగృతి వ్యవస్థాపకులు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన కవిత జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు చీకటి గణేష్, అభిలాష్‌రెడ్డి, సందీప్‌గౌడ్, తుండ్ల గణేష్, బద్దెల వంశీ, సాయికుమార్, వినయ్‌కుమార్, రాజ్‌కుమార్, వినయ్, పవన్‌కళ్యాణ్, వర్మ, శ్రీనివాసరెడ్డి, సాయి, శ్రీరాజ్, మనోజ్, కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## 16న మండల సర్వసభ్య సమావేశం

చిట్యాల, మార్చి 13, (ప్రభాతవార్త)

చిట్యాల మండల సర్వసభ్య సమావేశం 16న నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ రామయ్య తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికతో హాజరుకావాలని ఎంపిడిఓ కోరారు.

# ఏప్రిల్‌లో ఎన్నికల నిర్వహణపై సమావేశం

భూపాలపల్లి, మార్చి13, (ప్రభాతవార్త)

ఎట్టకేలకు సింగరేణిలో గుర్తింపు ఎన్నికలను నిర్వహించుటకు కార్మిక మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. గత కొన్నేళ్లుగా ఎన్నికల నిర్వహణ విషయం దాట వేసే కార్యక్రమం కొనసాగుతుండగా ఏప్రిల్ 2న సింగరేణిలో ఎన్నికల షెడ్యూల్ నిర్వహించటం కోసం ఏప్రిల్ 2న కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించటం జరుగుతున్నది. సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, బిఎంఎస్‌లతో పాటు ఇతర కార్మిక సంఘాలు గత కొంత కాలంగా డిమాండ్ చేశారు. సింగరేణిలో ఎన్నికల గడువు ముగిసినప్పటికి కార్మికుల సమస్యలను పరిష్కారం జరగటం లేదని, రాజకీయ జోక్యం పెరిగిందని, కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం స్ట్రక్చర్, జేసీసీ సమావేశం నిర్వహించనందున సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతుందని ఆరోపిస్తూ కార్మిక సంఘాల నాయకులు గత కొంత కాలంగా ఆరోపణలు చేస్తున్నాయి. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) హైకోర్టును ఆశ్రయించగా కార్మిక మంత్రిత్వ శాఖ ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించింది. దీంతో హైకోర్టు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఫలితంగానే చీఫ్ లేబర్ కమీషనర్ శ్రీనివాస్ సోమవారం యూనియన్‌లతో సమావేశం నిర్వహించింది. పలు కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించిన అనంతరం సింగరేణి యాజమాన్యం మాత్రం మే నెలలో ఎన్నికలు నిర్వహించుటకు సిద్దంగా ఉన్నట్లు ప్రకటించగా, కోర్టు తీర్పును అతిక్రమిస్తే మరో మారు కోర్టును ఆశ్రయిస్తామని ఏఐటియుసి తేల్చి చెప్పటంతో మరో మారు ఎన్నికల నిర్వహణ కోసం ఏప్రిల్ 2న సమావేశం నిర్వహించుటకు అంగీకారం తెలిపింది. సింగరేణీల భవన్‌లో ఏప్రిల్ 2న జరిగే సమావేశంలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు తేదీ ఖరారు చేసే అవకాశాలు ఉన్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య వెల్లడించారు.

## సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

భూపాలపల్లి, మార్చి13, (ప్రభాతవార్త)



పోలీస్ స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు వచ్చిన 13 పిర్యాదులను స్వీకరించి, వారికి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని సంబందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## మహిళలు డబ్బు పొదుపుచేసినప్పుడే అభివృద్ధి చెందుతారు



మహబూబాబాద్ రూరల్,మార్చి13,ప్రభాతవార్త: మహిళలు తమ భర్తలపై, పిల్లలపై ఆధారపడకుండా పొదుపుచేసినప్పుడే ఆ డబ్బు కుటుంబ అవసరాలకు వినియోగించవచ్చుని తద్వారా సమాజంలో గౌరవంగా జీవితంచడానికి దోహదపడుతుందని మండల వైస్ ఎంపిపి ఎల్లిమల్ల య్యగౌడ్ అన్నారు. సోమవారం అమనగల్ గ్రామశివారు బలరాంతండా గ్రామపంచాయతీలో వందమంది మహిళా సంఘాలతో సీసీ సుమలత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు సరైన సమయంలో చెల్లించగల్గితే మళ్లి బ్యాంకు అధికారులే రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుందని, పొదుపుసంఘాల ద్వారా మహిళలకు ఎంతో మేలుజరుగు తుందన్నారు. క్రమంతప్పకుండా పొదుపుతోపాటు తీసుకున్న రుణాలను చెల్లించాలని అదేవిధంగా ప్రభుత్వం వివిధ కులాల మహిళలకు వ్యక్తిగత సబ్సిడి రుణాలు అందించాలని, ధాన్యపు కొనుగోలు కేంద్రాలు సొసైటీలకు గాని, ఐకెపి కేంద్రాలలో మహిళా సంఘాలకే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ దివ్య, పిడుగు కవిత, ఇస్లావత్‌విజయ, అలివేలు, రజిత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు


## టిడిపి ద్వారానే రాజ్యాధికారం సాధ్యం



మహబూబాబాద్ రూరల్,మార్చి13,ప్రభాతవార్త: ఆనాడు నందమూరి తారకరామారావు స్థాపించినతెలుగుదేశం పార్టీ ద్వారానే రాష్ట్రంలో రాజ్యాధికారం సాధ్యమైందని మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు తెలిపారు. సోమవారం మండలంలోని పర్వతగిరి గ్రామశివారు సోమ్లతండా గ్రామపంచాయతీలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఇంటింటా తెలుగుదేశంపార్టీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్‌టిఆర్ బడుగుబలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలని ఆ దిశగా పార్టీని ఏర్పాటుచేసి రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన గొప్పవ్యక్తి అన్నారు.నారాచంద్రబాబునాయుడు ప్రజలవద్దకు పాలన, జన్మభూమి, గ్రామాల అభివృద్ధి,డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు ఇలా అనేక పథకాలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య సునితామంగి లాల్, సుతారపు వెంకటనారాయణ, పిట్టల రాము, ఎండి ఇమామ్, ప్రేమ్‌చంద్, రాంరెడ్డి, హరికిషన్,ఇస్లావత్ నర్సింహ, బిచ్చాలు పాల్గొన్నారు.

## మిషన్‌భగీరథ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

మహబూబాబాద్,మార్చి13,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో మిషన్‌భగీరథ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని గాయత్రి గుట్ట వద్ద జరుగుతున్న మిషన్‌భగీరథ పైప్‌లైన్ ఇంట్రాకనెక్షన్ పనులను కమీషనర్ ప్రసన్నరాణితో కలిసి పరిశీలించారు. భగీరథ పనులను వేగంగా పూర్తిచేసి నీటిసరఫరా పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్‌భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచి నీరు అందేవిధంగా చూడాలన్నారు. అనంతరం పాత ఇంటెక్వెల్‌ను సందర్శించారు. పనులలో నాణ్యతాప్రమాణాలు పాటించాలన్నారు. వారి వెంట ఎఈ సురేష్, మిషన్‌భగీరథ ఇంజనీర్ రాజేష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తుపై ఆలోచన చేయాలి



కురవి,మార్చి13,ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి భవిష్యత్తుపై ఆలోచన చేస్తేనే విద్యపట్ల శ్రద్ధచూపుతారని స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి, గ్రంథాలయ ట్రస్ట్ చైర్మన్ ఎస్‌కె జానీ అన్నారు. సోమవారం నేరడ ప్రభుత్వ పాఠశాలలో పదొవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అయిన ప్యాడ్, రెండు పెన్నులు, పెన్సిల్,స్కేలు, రబ్బర్,చాక్‌మార్‌లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి ప్రధానకార్యదర్శి మేకల కృష్ణ, కార్యవర్గ సభ్యులు ఎన్.ఉపేందర్‌రెడ్డి, సూర్యకిరణ్, ఉపాధ్యాయులు సుధాకర్,లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, మాధవాచారి, పల్లవి, శ్రీను, సునిత, మల్లిఖార్జున్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని కలిగి ఉండాలి



మహబూబాబాద్,మార్చి13,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని కలిగి ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని రజాలిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయాన్ని ప్రారంభించారు. ముత్యాలమ్మతల్లిని మనం ఆరాదిస్తే తల్లి మన గ్రామాన్ని కాపాడుతుందని, కోరిన కోర్కెలు తీర్చేతల్లి ముత్యాలమ్మతల్లి అన్నారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసేతల్లి అని కొనియాడారు. ఎలాంటి వ్యాదినుండైనా తల్లి కాపాడుతందని ప్రజల ప్రగాఢంగా నమ్ముతామని అలాంటి తల్లి ఆలయాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి,కౌన్సిలర్ బాలునాయక్, ఎలేందర్, ప్రభాకర్, దారవత్ బాలు,యాకన్న, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్‌కు మీసేవా కేంద్రాల్లో రుసుము చెల్లించాలి

మహబూబాబాద్,మార్చి13,ప్రభాతవార్త: జి ఓ నెంబర్ 59కింద రిజిస్ట్రేషన్‌కు తప్పనిసరిగా మీసేవాకేంద్రాల్లోనే రుసుము చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మీసేవా కేంద్రాల్లో ఒకేసారి రుసుము చెల్లిస్తే వారికి 5శాతం మినహాయింపు ఉంటుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ప్రతిఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

కురవి,మార్చి13,ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆత్మ చైర్మన్ తోట లాలయ్య అన్నారు. సోమవారం స్టేషన్ గుండ్రాతిమ డుగులో రెండవవిడుత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి అద్దాలు, కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోడ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ దీపక్, సూర్యనాయక్, మాలి వీరన్న, ఉపసర్పంచ్ లావణ్య, రమేష్, దేవత్ కబీర్, సోమయ్య, మోహన్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## 16న లాంగ్‌జంప్,షార్ట్‌పుట్ పోటీలు

మహబూబాబాద్,మార్చి13,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో ఈ నెల 16న 16సంవత్సరాలు పైబడిన మహిళలకు 100, 200, 400, 800, 1500, 3000/5000 మీటర్ల లాంగ్‌జంప్, షార్ట్‌పుట్ పోటీలను నిర్వహించనున్నట్లు అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి నాగమణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో గెలిచిన వారికి 19తేదీన అట్లెటిక్ సెంటర్ గొల్కొండ హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు జనరల్ సెక్రటరీ నాగమణి సెల్‌నెంబర్:9052670288ను సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడాలి



మరిపెడ,మార్చి13,ప్రభాతవార్త: పదొవ తరగతి విద్యార్థులు పరీక్షల పట్ల భయంవీడి ప్రణాళికలతో ఇష్టపడి చదివితే సులభంగా విజయం సాదించొచ్చని స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి చైర్మన్ రామసహాయం శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన తెలుగుసమితి ఆఫ్‌సైబస్కో యుఎస్‌ఏ సహకారంతో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి ద్వారా విద్యార్థులకు వార్షిక పరీక్ష సామాగ్రి అయిన ప్యాడ్స్, పెన్నులు,రబ్బర్స్ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. సహాయసహకారాలు అందించడంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు. నేటి కాలంలో ఉన్నతచదువులు చదువుకునే పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛందసంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, గాదె అశోక్‌రెడ్డి,సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే తెలంగాణ ఆదర్శం



మరిపెడ,మార్చి13,ప్రభాతవార్త: ప్రజల సంక్షేమం, ఆరోగ్య రక్షణే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలు అమలుచేసి దేశంలోనే తెలుగురాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా సీఎం కేసీఆర్ నిలిపారని మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి అన్నారు. సోమవారం మున్సిపాలిటీకేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీహాల్లో పిహెచ్‌సి వైద్యాధికారి రవి ఆధ్వర్యంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని మూలమర్రితండాలో జెడ్పీటిసి తేజావత్ శారదారవీందర్, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబులు కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజావత్ జాగినిలాలు, రఘు,డాక్టర్ సతీష్, మల్లేష్, జిపి కార్యదర్శి ప్రణయ్, లక్ష్మికుమారి, సుల్తానబీ, బుజ్జి, అనిత, విజయ, స్వప్న పాల్గొన్నారు.

## ప్రతివార్డును శుభ్రపరచాలి



మరిపెడ,మార్చి13,ప్రభాతవార్త: మున్సిపాలిటి పరిధిలోని 15వార్డులను రోజువిడిచి రోజు పరిశుభ్రపరచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి అన్నారు. సోమవారం మున్సిపాలిటిసిబ్బంది మల్టిపర్పస్ వర్కర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతివార్డులో చెత్త సేకరణ చేస్తూ ఇంటింటికి మిషన్‌భగీరథ నీరు వస్తుందా.. వీదిలైట్లు వెలుగుతున్నాయా.. తెలుసుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. వివిధ వార్డుల నుండి పిర్యాదులు రాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్ వీరన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుని మృతికి ప్రభుత్వమే బాద్యత వహించాలి : సిఐటియు

నెల్లికుదురు, మార్చి 13, ప్రభాతవార్త



గ్రామపంచాయతీ కార్మికుని మృతికి తెలంగాణ ప్రభుత్వమే బాద్యత వహించాలని సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.....కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుడు కొంగరి బాబు గత 6 నెలలుగా వేతనాలు రాకపోవడంతో తన కుటుంబంలో తగాదాలు మెదలై బార్య పిల్లలు ఇంటినుండి వెళ్ళిపోవడంతో మనస్తాపానికి గురై గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉరిపెట్టుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. ఆయన మృతికి మండలంలోని వివిద గ్రామాల్లో నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రభుత్వం గ్రామాల్లో గ్రామసిబ్బందితో వెట్టి చాకిరి చేయించుకుంటూ వారికి వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తూ, కార్మికుల చావులకు ప్రభుత్వం కారణమౌతుందన్నారు. నిత్యం ప్రజల కోసం, గ్రామాల పరిశుభ్రత కోసం పనిచేస్తున్నప్పటికి వారికి నెలనెల రావాల్సిన జీతాలు రాకపోవడంతో కుటుంబ అవసరాలకు ఎక్కడనుండి డబ్బులు వస్తాయన్నారు. ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడంతో సిబ్బంది జీతాలు ఆర్థికంగా చితికిపోయి చిన్నాబిన్నం అవుతున్నాయన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం కొంగరి బాబు ఆత్మహత్యకు బాద్యత వహించి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగంతోపాటు రూ.25లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భూక్య బిక్షపతి, బొడ మంగ్యా, మచ్చ వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది కొలిపాక ఉప్పలయ్య, ఇసంపెల్లి చంద్రయ్య, ఉప్పలయ్య, ఉపేంద్ర, వాల్య, పరుశరాం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో కలెక్టర్‌కు...

## గొడువెల్లబుచ్చుకున్న రైతు వెంకన్న

## రెవెన్యూ అధికారుల రూటే సపరేటు

## ముడుపులు ఇస్తే భూమి పట్టాలు చేస్తారా..!

తొర్రూరు రూరల్, మార్చి13, ప్రభాతవార్త



తన తండ్రి ఎల్లయ్య కొనుగోలు చేసిన భూమి తండ్రి చనిపోయిన తర్వాత నాపేరు మీద నమోదుచేయాలని ఏండ్ల తరబడి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా ఎలాంటి ఫలితం లేదని మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన వెల్పుగొండ వెంకన్న అనే రైతు ఆరోపించారు. సోమవారం డివిజన్‌కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో స్వయంగా జిల్లా కలెక్టర్‌కు సర్వే నెంబర్ 76,179,175,182 భూమికి సంబందించిన పత్రాలను విన్నవించుకున్నారు. అంతేకాకుండా గతంలో రైతు తనకు న్యాయం చేయాలని రెవెన్యూ ధికారులకు విన్నవించుకోవడం జరిగిందని, స్వయంగా సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లాకలెక్టర్‌కు సంబంధించిన వినతిపత్రాన్ని ఇచ్చినప్పటికి అధికారులు ఆరోపిస్తూ తనకు న్యాయం చేయాలని ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చెపట్టారు. తనకు న్యాయం చేయాలని బాదితుడు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# పేదింటి ఆడ బిడ్డకు కళ్యాణలక్ష్మి వరం

తొర్రూరు రూరల్, మార్చి13, ప్రభాతవార్త

సమాజంలో నిరుపేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఎంపిపి చిన్నఅంజయ్య, జెడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగేంద్రప్రసాద్, మండల పంచాయతీ అధికారి గౌస్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.



# భవిష్యత్తుపై విద్యార్థులు పునరాలోచించుకోవాలి

తొర్రూరు రూరల్, మార్చి13, ప్రభాతవార్త



ప్రతిరోజు విద్యార్థులు చదువుపట్ల నిర్లక్ష్యం చూపితే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, అందుకే విద్యార్థులు తమ భవిష్యత్తుపై పునరాలోచి ంచుకుని ముందుకు సాగాలని మండల అభివృద్ది కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు తెలిపారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని పాఠశాలలో కస్తూర్బా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చరణ్ సహకారం, మాజీ సర్పంచ్ డాక్టర్ ధరావత్ రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోని విద్యలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బివి రావు, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, కౌన్సిలర్లు మాధవి, అనిల్, సునిత, జయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం

తొర్రూరు రూరల్, మార్చి13, ప్రభాతవార్త



గర్భిణీ మహిళలు, బాలింతలు, చిన్నపిల్లలు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలల్లో రోజువారి ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని చాంబర్‌ఆఫ్ కామర్స్, మహిళా శిశుసంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మహోత్సవాలలో ఆయన మాట్లాడుతూ.. పోషకాహారలోపం లేని రాష్ట్రంగా తయారుచేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపివో హైమావతి, ఏసిడిపివో ఇందిరమ్మ, సూపర్‌వైజర్లు మల్లీశ్వరీ, కవిత, విజయ, శోభ, ఉష, సునిత, గౌసియా, సఖి కోఆర్డినేటర్ సరస్వతి, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంప్యూటర్ యుగంలో మూఢనమ్మకాలా..!

## గ్రామాల్లో క్షుద్ర పూజల కలకలం

దంతాలపల్లి, మార్చి 13, ప్రభాతవార్త

ఒకప్పుడు మూఢనమ్మకాలపై ప్రజలకు ఎంతోనమ్మకం కలిగించే విధంగా కొంతమంది మాటలు నమ్మేవారు. ఇది ఇలా ఉండగా ఇప్పుడు కంప్యూటర్ యుగంలో కూడా ఇంకా కొంతమంది వ్యక్తులు అమాయక ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని గ్రామాలల్లో క్షుద్రపూజలు నిర్వహిస్తే మీకు ఉన్న కష్టాలు, దోషాలు పోతాయని నమ్మబలికి వేలల్లో డబ్బులు వసూలు చేసేవారు. దీంతో గత కొద్దిరోజుల నుండి మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాలల్లో క్షుద్రపూజల కలకలం మొదలైంది. ఇప్పటికైనా ప్రజలు కొంతమంది మాటలను నమ్మి మోసపోవద్దని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇలాంటి సమయంలో అధికారులు ప్రజలను మూఢనమ్మకాలపై చైతన్యపరుచాలని ప్రజలు కోరుతున్నారు.

తొర్రూరు వార్త

# ఇసుకరవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత : ఎస్ఐ రాణాప్రతాఫ్

నెల్లికుదురు, మార్చి 13, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి ఆకేరువాగు శివారు నుండి ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుకరవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్ఐ రాణా ప్రతాఫ్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ..... దంతాలపెల్లి మండలం పెద్దతండ శివారు దుబ్బతండాకు చెందిన భూక్య పవన్ ట్రాక్టర్ నెం టిఎస్ 26టి4106, రూప్లాతండాకు చెందన గుగులోత్ నరేష్, ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన దాసరి ప్రకాష్ ట్రాక్టర్ నెం టిఎస్ 03ఈడి9107లను పట్టుకున్నట్లు తెలిపారు.

# మాదిగల పాదయాత్రలతో బిజెపి పతనం

నర్సింహులపేట, మార్చి 13, ప్రభాతవార్త

మాదిగల సంగ్రామ పాదయాత్రలతో బిజెపి పతనం ప్రారంభమౌతుందని జిల్లా ఎమ్మార్పిఎస్ నాయకులు పొగంటి రమేష్ అన్నారు. సోమవారం మాదిగల సంగ్రామ పాదయాత్రలో బాగంగా మండల కేంద్రంలో పాదయాత్రను ఉద్దేశించి మాట్లాడుతూ... 9సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం మాదిగలను నమ్మించి మోసం చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమనాన్నారు. బిజెపి మోసాన్ని అరికట్టేందుకు మాదిగలు సిద్దంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీపాల్, మహిందర్, పద్మ, ఎల్లమ్మ, వెంకటమ్మ, పోచమ్మ, యాకమ్మ, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

నర్సింహులపేట, మార్చి 13,ప్రభాతవార్త :

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ మంగిలాల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహణ కార్యక్రమంలో మాట్లాడుతూ.... యువకులు గంజాయి, మద్యం సిగరేట్లు వంటి దుర్వ్యాసాలు, వాటి వల్లే వచ్చే నష్టాలపై యువతకు అవగాహణ కల్పించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యలో రాణించి మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం చూపొద్దు : కలెక్టర్ శశాంక

తొర్రూరు రూరల్, మార్చి13, ప్రభాతవార్త



నిత్యం ఏదో ఒక సమస్యపై ప్రజలు అధికారులకు వినతులు సమర్పించుకుంటారని అలాంటి సమయంలో వాటిని పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు విన్నవించుకున్న ప్రతి సమస్యపై నిర్లక్ష్యం చూపకుండా పర్కిరించినట్లైతే మెరుగైన ఫలితాలు సాధిస్తారని, లేనియెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎల్.రమేష్, జిల్లా ఉపవైద్యాధికారి మురళీధర్, డిప్యూటి డిఆర్‌డివో వెంకట్, తహశీల్దార్లు నాగేంద్రప్రసాద్, రమేష్‌బాబు, ఎంపివో గౌస్, ఏపివో పార్ధసారథి,రాజేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కెసిఆర్ పెద్దపీట : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఆర్థికసహాయ చెక్కుల పంపిణి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 86 మందికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు అందజేసారు. అదే విధంగా గూడూరు మండలసమాఖ్య పరిధిలోని 420 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన పావలావడ్డీ మొత్తం రూ.7.13 లక్షల చెక్కులను కూడా ఎమ్మెల్యే సంబంధిత సంఘాల వారికి అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ స్వరా ష్ట్ర సాధన తర్వాత రాష్ట్రంలో మహిళలకు మంచిరోజులొ చ్చాయన్నారు. గత పాలకులు ఏనాడు మహిళా సంక్షేమం గురించి పట్టించుకోలేదని, సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఆర్ఎస్ ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా అమలు చేస్తున్న మహిళాభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. బిడ్డ పుట్టిన నాటి నుండి వార్థక్యం వరకు ఎన్నో లాభాలు ప్రభుత్వం నుండి పొందుతున్నారన్నారు. తాజాగా మహిళల



ఆరోగ య్ పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. తెల్లవారి లేస్తే సిఎంను ఆడిపోసుకుంటున్న బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. ఇదిలా ఉండగా ఈ సభ జరగడానికి ముందు చెక్కుల పంపిణి కార్యక్రమం గురించి తమకెవరికీ సమాచారం లేదని మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన సభలు, సమావేశాలు నిర్వహిస్తే గ్రామాలలోని సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చే అలవాటును అధికారులు అలవరచుకోవాల న్నారు. పావలా వడ్డీ రాని సంఘాలకు కూడా ఆ లబ్ది చేకూరేలా ఐకెపి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుజాత, జెడ్పీ కోప్షన్ సభ్యుడు కాసిం, వైస్‌ఎంపిపి వీరన్న, బిఆర్ఎస్ రాష్ట్ర అద్యక్షుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, ఎపిఎం రవీందర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కిషన్, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, మండలసమాఖ్య అధ్యక్షురాలు సునిత, సమ్మక్క, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, జలగం సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సభ్యత్వ బీమా చెక్కుల పంపిణి...

మండలంలో వివిధ కారణాల నేపథ్యంలో మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు మంజూరైన పార్టీ సభ్యత్వ బీమా చెక్కులను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సోమవారం ఆయా గ్రామాలను సందర్శించి మృతుల కుటుంబాల వారికి అందజేసారు. గూడూరు శివారు వడ్డెరగూడెంలో శివరాత్రి శ్రీనివాస్, బొల్లెపెల్లి గ్రామానికి చెందిన హెచ్చు సారయ్య, లక్ష్మీపురంతండా గ్రామానికి చెందిన తేజావత్ మల్సూరు పలు కారణాల నేపథ్యంలో మృతి చెందగా పార్టీ సభ్యత్వ బీమా కింద ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున మంజూరు కాగా సదరు చెక్కులను నామినీలుగా ఉన్నవారికి అందజేసారు. అదే విధంగా మండలంలోని గుండెంగ గ్రామంలో ఉపసర్పంచ్‌గా పనిచేస్తూ మృతి చెందిన స్వామి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.5వేలు ఆర్థికసాయమందించారు.




## అగ్నికి ఆహుతైన మక్కజొన్న పంట, దగ్ధమైన పెద్దమ్మతల్లి గుడి

### దొరవారితిమ్మాపురంలో ఘటన





గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురంలో సోమవారం అగ్నిప్రమాద సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పెనక నర్సింహరావు అనే రైతుకు చెందిన ఎకరంన్నర మక్క చేను కోయించి కళ్లం చేసాడు. కాగా సోమవారం మధ్యాహ్నం సంభవించిన అగ్నిప్రమాదంలో కళ్లంలోని మక్కజొన్న కంకులు దగ్ధమయ్యాయి. అదేవిధంగా గ్రామ శివారులో ఉన్న పెద్దమ్మతల్లికి గుడిగా నిర్మించిన గుడిసె కూడా అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. మక క్జొన్న కంకులకు, గుడి గుడిసెకు నిప్పు ఎలా అంటుకున్నది తెలియలేదని గ్రామ వార్డు సభ్యుడు పెనక మహేందర్ తెలిపారు. అగ్ని ప్రమాదం వల్ల రైతు నర్సింహరావుకు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## ముగ్గురు బాలికలకు ఎన్ఎంఎం స్కాలర్‌షిప్





గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త

మండలంలోని రెండు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన ముగ్గురు విదార్థినులు నేషనల్ మీన్ మెరిట్ (ఎన్ఎంఎం) స్కాలర్‌షిప్ పొందేందుకు అర్హత సాధించినట్లు స్థానిక విద్యావనరుల కేంద్రం అధికారులు తెలిపారు. మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు ఇజ్జగిరి అశ్విత, బాదావత్ పరమేశ్వరి, పొనుగోడు ఉన్నత పాఠశాలకు చెందిన భూక్య సావిత్రిలకు ఈ స్కాలర్‌షిప్ మంజూరైనట్లు తెలిపారు. కాగా తమ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు టాలెంట్ టెస్టులో అత్యధిక మార్కులు సాధించి ఎన్ఎంఎం స్కాలర్‌షిప్ దక్కించుకోవడం పట్ల ఆ పాఠశాల హెచ్ఎం చీర భిక్షపతి హర్షం వ్యక్తం చేసారు.

## జడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో కవితక్క జన్మదిన వేడుకలు

ములుగు, మార్చి 13, ప్రభాతవార్త :



జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం జెడ్పీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. పార్టీ శ్రేణుల నడుమ జడ్పీ చైర్మన్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, బిఆర్ఎస్ ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, యువజన విభాగం నియోజకవర్గ సమన్వయ కర్త కోగిల మహేష్, నాయకులు మాచర్ల ప్రబాకర్, స్వామి రావు, బైకాని సాగర్, పోమా నాయక్, బైకాని ఓదెలు, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు సమస్యలు సత్వరమే పరిష్కరించాలి: పీవో



ఏటూర్‌నాగారం, మార్చి 13, ప్రభాతవార్త:

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం జరిగిన గిరిజన దర్బార్‌లో గిరిజనులు పలు వినతులను ప్రాజెక్టు అధికారి అంకిత్‌కు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పీవో అంకిత్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏటూర్‌నాగారం పరిధిలో ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టళ్లలో డైలీవైజ్ వర్కర్లు పని చేస్తున్నటువంటి 11 మంది చనిపోవడం జరిగింది. వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులు ఇప్పటికీ ఎలాంటి వేతనాలు లేకుండానే డైలీవైజ్ వర్కర్లగా పనిచేస్తున్నామని, తమకు వేతనాలు ఇప్పించాలని కోరుతూ తాటి సూర్యతేజ, విజయ్ కుమార్, నాగరాణి, రాజు తదితరులు విన్నవించుకోవడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాటశాలలో ఖాళీగా ఉన్న హెల్త్ వర్కర్ పోస్టును ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించాలని కోరుతూ కాటారానికి చెందిన మహేశ్వరి పీవోకు వినతిపత్రం అందజేశారు. మంగపేట మండలంలోని శాంతినగర్ గ్రామస్థులు తమ గ్రామానికి విద్యుత్ సౌకర్యంలేదని, తాము నిరుపేద గొత్తి కోయ కులానికి చెందిన వారమని మా గ్రామంలో సుమారు 20 కుటుంబాలవారం నివశిస్తున్నామని, మా గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో దామోదర్ స్వామి, జీసీసీ డిఎం ప్రతాప్ రెడ్డి, ఆర్టీ కల్చర్ భారతి, ఎస్ఓ రాజ్ కుమార్, ఇఇ హేమలత, మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట మండలంలో పర్యటించిన జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్

మంగపేట రూరల్ ప్రభాతవార్త:

ములుగు జిల్లా మంగపేట మండలం, కమలాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ సోమవారం కమలాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోడం సత్యనారాయణ కుమారుడు అఖిల్, ఝాన్సీల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ నానమ్మ అనసూయమ్మ ఇటీవలే మరణించారు. వారి కుటుంబ సభ్యులను, కమలాపురం పీఏసీఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్‌రావు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం కారణంగా హైదరాబాదులో గుండె సంబంధిత చికిత్స చేయించుకుని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని వారి ఇంటికి పరామర్శించి, క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. కొత్తపేట గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ అచ్చ సత్యనారాయణను, అదేవిధంగా మల్లూరు దేవస్థానం చైర్మన్ నూతిలకంటి ముకుందం అనారోగ్యంతో ఉండగా వారి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. రైతు గ్రామ కోఆర్డినేటర్ రాయసాయబ్ అమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పంచాయతీ కార్యదర్శి గురుమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా నాయకులు వత్సవాయి శ్రీధర్ వర్మ, మండల పార్టీ అధ్యక్షులు మంగపేట కుడుముల లక్ష్మినారాయణ మండల ఇంచార్జ్ తుమ్మ మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేఇ రాజుయాదవ్, జిల్లా కో ఆప్షన్ నెంబర్ వలియాబి, వెంకటాపురం జడ్పీటీసీ పాయం రమణ, జిల్లా మైనార్టీ ఇన్చార్జి ఎండి.ఖజాపాషా, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, ములుగు



మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఏటూరునాగారం మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్‌కుమార్, కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు వేణు, ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు మహేష్, ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు విజేయ్ కునూరు మహేష్, పిఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, చిట్టిమల్ల సమ్మయ్య, మంగపేట మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించు ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి జిల్లా కలెక్టర్లను, సంబంధిత అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ వార్షిక పరీక్షలను కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో పకడ్బంధీగా నిర్వహించాలని, అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకొని విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తూ పరీక్షలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్ పరీక్షల సమయంలో విద్యార్థుల కోసం రాష్ట్ర యంత్రాంగం ప్రత్యేకంగా టెలీ మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416ను ఏర్పాటు చేసిందని, పరీక్షల సమయంలో ఆందోళనకు టెన్షన్‌కు గురయ్యే విద్యార్థులు, 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేస్తే మానసిక నిపుణులు, వైద్యులు ఉచిత కౌన్సిలింగ్ నిర్వహిస్తారని ఈ సదుపాయంపై విద్యార్థుల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, అలాగే రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని 040-24601010 నెంబర్ నందు సందేహాల నివృత్తి కోసం సంప్రదించాలని, ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా కాంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని మంత్రి సుచించారు. ఇంటర్ పరీక్షల సమయంలో విద్యార్థులకు వివిధ రకాల సేవలు అందించేందుకు టీఎస్‌బీఐఎం సర్వీసెస్ మొబైల్ యాప్ వినియోగించుకోవాలని పరీక్షా కేంద్రం వివరాలు ఆ యాప్‌లో ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సిక్తాపట్నాయక్, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి గోపాల్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, డీపీవో జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని అన్ని శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర ఇట్టి దరఖాస్తులను తీసుకొని వీటిపై స్పందించి వెంటనే తగుచర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 89 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజవాణి కార్యక్రమంలో కలెక్టర్ ఏవో కిరణ్‌ప్రకాష్, సీపీవో సత్యనారాయణరెడ్డి, డీపీవో జగదీశ్వర్, డీఎడబ్ల్యూవో శ్రీనివాస్, జీఎం ఇండస్ట్రీస్ హరిప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, డీడబ్ల్యూవో సబితా, ఏడీ సర్వేలాండ్ రికార్డ్ ప్రభాకర్, డీసీఎస్‌వో వసంతలక్ష్మి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మానుకోటను సుందరికరిస్తాం

## మంత్రి సత్యవతిరాథోడ్



మహబూబాబాద్, మార్చి13, ప్రభాతవార్త:
మహబూబాబాద్ మున్సిపాలిటినీ ప్రజలకు ఉపయోగకరంగా, సుందరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్రగిరిజన సంక్షేమ, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ తెలిపారు. సోమవారం ఐడిఒసి కార్యాలయంలో మహబూబాబాద్ పట్టణ అభివృద్ధిపై కలెక్టర్ శశాంక, జెడ్పీచైర్మన్ ఆంగోతు బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి. ఫరీద్‌లతో కలసి అభివృద్ధి పనులపై చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహబూబాబాద్ పట్టణ అభివృద్ధికి ప్రకటించిన 50కోట్లలో శాశ్వత పనులకు 30కోట్లు కేటాయించారు. అలాగే రహదారుల అభివృద్ధి, ఆర్చిలు, మినీట్యాంక్‌బండ్, జంక్షన్‌ల అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రణాళిక ఇవ్వాలని మున్సిపల్ అధికారులను ఆదేశిఆంచారు. వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను పూర్తిచేసి ఏప్రిల్‌లో ప్రారంభం చేసేందుకు సిద్దంచేయాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, డేవిడ్, ఆర్డివో, మున్సిపల్ చైర్మన్ ప్రసన్నరాణి, టౌన్‌ప్లానింగ్ అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత



రాయపర్తి, మార్చి 13, ప్రభాతవార్త
దైవ చింతనతోనే మానసిన ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని కొండూరు గ్రామంలో శ్రీసిద్దేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్థంబం గ్రామంలోని కట్టమైసమ్మ, పెద్దమ్మ తల్లి విగ్రహాల పున:ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి గ్రామ ప్రజలు పూలు చల్లుతూ మేళ తాళలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండూరు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ దేవతలు ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకున్నారు. ప్రజలు బీఆర్ఎస్ నేతృత్వంలోని సీఎం కేసిఆర్ ఆధ్వర్యంలో నడుస్తున్న పాలనలో సుఖ సంతోషాలతో, శాంతి సౌఖ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మునవత్ నరసింహనాయక్, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు సుధీర్‌రెడ్డి, పిఎసిఎష్ చైర్మన్లు కుందూరు రామచంద్రారెడ్డి, జక్కుల వెంకటరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, సర్పంచ్ కర్ర సరిత రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి చిర్ర ఉపేంద్ర, వివిధ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యం, పారిశుధ్యం మార్గ దర్శకాలను కచ్చితంగా అమలు చేయాలి



## అధికారులను ఆదేశించిన పీవో

ఏటూర్‌నాగారం, మార్చి 13, ప్రభాతవార్త:
గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ జారీ చేసిన ఆరోగ్యం మరియు పారిశుధ్య మార్గ దర్శకాలను అధికారులు ఖచ్చితంగా పాటించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అంకిత్ అన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం పీవో అంకిత్ పూర్వ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్లు, గిరిజనాభివృద్ధి అధికారులు, అసిస్టెంట్ ట్రైబల్ ఢవలప్మెంట్ ఆఫీసర్లు, ఎకడమిక్ మానిటరింగ్ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ వివిధ విద్యా సంస్థలలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగు తున్నాయని అధికారులు అప్రమత్తంగా ఉండాలని పీవో సూచించారు. ముఖ్యంగా నాసిరకం బియ్యం, కూరగాయల నిల్వలను ఎప్పటి కప్పుడు పర్యవ క్షించాలని సూచించారు. ఆహారాన్ని వండిన తరువాత విద్యార్థులకు అందించే ముందు ఫుడ్ కమిటీ సభ్యులతో ధృవీకరించిన తరువాతనే విద్యార్థులకు అందించాలని సూచించారు. వేసవికాలం ప్రారంభమైన దృష్ట్యా ఆహారం చెడి పోయే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని విద్యా సంస్థలలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని, వాటర్ ప్లాంట్‌లకు మరమ్మతులు వసరమైతే సంబంధిత ఏటిడిఓ, డిటిడివో లేదా డిడి టి డబ్ల్యూలతో సమన్వయం చేసుకుంటూ మరమ్మతులు చేసుకోవాలని సూచించారు వారానికి ఒక సారి తప్పకుండా వైద్యశిబిరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులకు అందించే పాలు, గుడ్లు ,అరటిపండ్లు, చికెన్ నాణ్యతను క్రమం తప్పకుండా తనికీ చేయాలని సూచించారు. పాఠశాలలు, హాస్టళ్ల ప్రాంగణం ఆవరణాలలో పరిశుభ్రంగా ఉంచే బాధ్యత హెడ్ మాస్టర్లు మరియు సంక్షేమ అధికారులదేనని అన్నారు. అన్ని సంస్థలలో ప్రతి శుక్రవారం డ్రై డే తప్పకుండా అమలు చేయాలని సూచించారు ముఖ్యంగా జీసీడీఓలు బాలికల విద్యా సంస్థలను సందర్శించి ప్రతి సంస్థలో అమలు చేయాల్సిన మార్గ దర్శకాలను పర్యవేక్షించాలన్నారు. కేసీఎంవోలు ప్రతి సంస్థలో అకడమిక్ వైపు నుంచి అన్ని ఇన్‌ఫుట్‌లను పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. పదవతరగతి విద్యార్థులను ఏ మరియు బి కేటగిరిలలో తీసుకురావడానికి ప్రత్యేక తరగతులు నిర్వహించడాన్ని డీడీలు, డీటీడీవోలు పర్యవేక్షించాలన్నారు. పదవరగతి విద్యార్థులందరికీ పరీక్షా సరళిపై సబ్జెక్టు నిపుణులతో ప్రేరణ ఉపన్యాసం మరియు కార్యక్రమాన్ని జిల్లాలో కనీసం రెండు చోట్ల నిర్వహించడానికి డీడీలు మరియు డీటీడీవోలు ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని సూచించారు. ఈకార్యమ్రంలో డీడీ టిడబ్ల్యూ పోచం, డిటిడివో జహిరుద్దీన్, ప్రేమ కళ, ఏటీడీఓలు డిసి రామ్, భాస్కర్, సత్యవతి, ఏసిఎంఓలు రవీంధర్, శ్రీరాములు, ఈరులాల్, వాగ్య, జీసీడీవోలు సుగుణ, విజయ్, జీసీసీ డిఎం ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు సెంటర్‌ను సందర్శించిన డా.అప్పయ్య

వెంకటాపూర్, మార్చి 13, ప్రభాతవార్త :
మండలంలోని నర్సాపూర్ కంటి వెలుగు కేంద్రాన్ని డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెపు అప్పయ్య సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఉచితంగా కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. దగ్గర చూపు ఉన్న వారికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వాలని, దూరపు చూపు ఉన్న వారికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ పై ఇస్తామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారి రిషిత, పబ్లిక్ హెల్త్ నర్ శోభ, ఆప్తోమెట్రిస్ట్ సుమన్, ఏఎన్ఎం రజిత, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటికి ఆదాయం పెంచాలి

## జిల్లా అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్

డోర్నకల్, మార్చి13, ప్రభాతవార్త:
అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా బాధ్యతగా పనిచేస్తూ మున్సిపాలిటికి ఆదాయం వచ్చే మార్గాలను అన్వేషించాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్‌తో కలసి ఆమె మాట్లాడుతూ.. ప్రమాధవశాత్తు భర్త లేక బార్య మరణించినట్లైతే వారికి సంబందించిన ఆస్తివివరాలు ఉన్నవారి పేరుపై నమోదుచేయాలని, సుమారు 10.60కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే ఇంటిపన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం చూపొద్దని ఎలాంటి అనుమతి లేకుండా ఇండ్లు నిర్మిస్తే యజమానిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, వైస్‌చైర్మన్ కోటిలింగం, కమీషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

